రూ.10కోట్ల భూమి కబ్జా

- డీకేటీ స్థలం ఆక్రమించి లేఅవుట్
- వైసీపీ నేతకు.. టీడీపీ నేతల సహకారం
- అనుమతులు లేకుండా 4.80 ఎకరాలలో ప్లాట్లు
- చకచకా ఇంటిపన్నులు.. కరెంట్ మీటర్లు

కడప రూరల్, ఫిబ్రవరి 13: ఆయన ఓ వైసీపీ నేత. గత వైసీపీ ప్రభుత్వంలో చక్రం తిప్పారు. ఎస్సీలకు ఇచ్చిన రూ.10 కోట్ల విలువ చేసే దాదాపు 4.80 ఎకరాల డీకేటీ భూమిని సొంతం చేసుకున్నారు. అధికారులను తమ చెప్పుచేతుల్లో ఉంచుకుని అనుమతులు లేకుండా చకచకా ప్లాట్లు వేశారు. వెంటనే విక్రయాలూ మొదలుపెట్టారు. 2024లో సాధారణ ఎన్నికల కోడ్ అమలు కావడంతో విక్రయాలు అనుకున్న ప్రకారం ముందుకు సాగలేదు. ఎన్నికల ఫలితాల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో సదరు వైసీపీ నేత టీడీపీ నేతల సహకారం కోసం పావులు కదిపారు. అతడు ఇచ్చిన ఆఫర్‌కు లొంగిన టీడీపీ నేతలు.. అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి వైసీపీ నేత వేసిన అక్రమ లేఅవుట్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన రేకుల షెడ్లకు చకచకా ఇంటిపన్నులు, కరెంట్ మీటర్లు ఇప్పించారు. ఈ విషయం తెలిసి నియోజకవర్గ ముఖ్యనేత అక్రమ లేఅవుట్‌లోని కట్టడాలకు ఇంటిపన్నులు ఇప్పించిన వ్యవహారంపై ఆరాతీశారు. సదరు వ్యవహారంపై ముఖ్యనేత ఆగ్రహించారు. దీంతో నాయకులు, అధికారులు ఖంగుతిన్నారు.

డీకేటీ భూమి కోసం పార్టీ ఫిరాయింపు

చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 887/4, 887/6, 887/7, 887/8, 887/9లలో 4.80 ఎకరాల ప్రభుత్వ డీకేటీ భూమిని ఎస్సీలకు ఇచ్చారు. సదరు భూమి కడప నగరం సమీపంలోని ఆర్టీవో, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, ఊటుకూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం మధ్యలో ఉంది. ఇక్కడ సెంటు ధర రూ.3లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పలుకుతోంది. దీంతో సదరు భూమి విలువ రూ.కోట్లకు చేరడంతో దీనిపై ఆ వైసీపీ నేత కన్నుపడింది. అనుకున్న పని సాగించడం కోసం అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరులలో ఒకరుగా ఉన్న ఆయన వైసీపీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీలో చేరిన వెంటనే ఎస్సీలకు కేటాయించిన 4.8 ఎకరాల ప్రభుత్వ భూమిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. అనుమతులు లేకుండా లే అవుట్ వేశారు. అక్కడక్కడ రేకుల షెడ్లు ఏర్పాటుచేసి అనుమతులు ఉన్నట్లు ప్రచారం సాగించారు. దీనికి టీడీపీ నేతలూ సహకరించారు. ఈ మేరకు మిగిలిన ప్లాట్ల విక్రయాలను మొదలుపెట్టారు. అనుమతులు లేకుండా వేసిన లే అవుట్‌లోని కట్టడాలకు ఇంటిపన్నులు, కరెంటు కనెక్షన్ ఇప్పించాడు. చింతకొమ్మదిన్నె రెవెన్యూ, పంచాయతీశాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. ప్రభుత్వ భూములను అక్రమిస్తున్నా.. అందులో అనుమతులు లేకుండా వెంచర్లు వేసి ప్లాట్లను విక్రయిస్తున్నా పట్టించుకోవడం లేదు.

చింతకొమ్మదిన్నె రెవెన్యూ పొలం 887/4 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ డీకేటీ భూమిలో అక్రమ లేఅవుట్‌లో వెలసిన రేకుల షెడ్



నిబంధనల ప్రకారం చర్యలు : డీపీవో

అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పంచాయతీశాఖ జిల్లా అధికారి(డీపీవో) రాజ్యలక్ష్మి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలోని 877/4 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్‌లోని రేకుల షెడ్లకు పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్నులు ఇచ్చినట్లు తమ దృష్టికి రాలేదన్నారు. దీనిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాగా చదువుకుని ఆదర్శంగా నిలవాలి

- ఎస్పీ అశోక్‌కుమార్

కడప క్రైం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పోలీసు సిబ్బంది పిల్లలు చక్కగా చదువుకోవడంతో పాటు, క్రీడలు, చక్కటి హాబీస్ అలవరుచుకోవాలని, అత్యున్నత స్థానాలకు చేరుకుని సమాజంలో నలుగురికి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ ఏజీ అశోక్‌కుమార్ ఆకాంక్షించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పోలీసు సిబ్బందికి, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, పోలీసు కుటుంబాల చిన్నారులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గురువారం పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వ్యాసరచన పోటీలను జిల్లావ్యాప్తంగా నిర్వహించామని, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాశ్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు ఆనంద్, టైటస్, వీరేశ్, శ్రీశైలరెడ్డి, డీపీవో ఏవో జ్యోతి, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌నాయక్, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో ఎస్పీ అశోక్‌కుమార్, తదితరులు

సాయిబాబా విద్యాసంస్థల వారి వివాహ ఆహ్వానము



కాబోయే వధూవరులు సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి, లక్ష్మిమౌనికలతో వరుడి తల్లిదండ్రులు సాయిబాబా విద్యాసంస్థల సీఈవో మిట్ట వెంకటగారి శ్రీదేవి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, సాయిబాబా విద్యాసంస్థల చైర్మన్ మిట్ట వెంకటగారి రామచంద్రారెడ్డి, వరుడి అక్క బావ సాయిసుజిత, తేజ్‌దీప్‌రెడ్డి

కడప నగరం అక్కాయపల్లెలోని సాయిబాబానగర్ వాస్తవ్యులు, సాయిబాబా విద్యాసంస్థల సీఈవో మిట్ట వెంకటగారి శ్రీదేవి, సాయిబాబా విద్యాసంస్థల చైర్మన్, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మిట్ట వెంకటగారి రామచంద్రారెడ్డిల తనయుడు, సాయిబాబా విద్యాసంస్థల వైస్‌చైర్మన్ మిట్ట వెంకటగారి సాయి సుధీర్‌కుమార్ రెడ్డి, రాజమండ్రి వాస్తవ్యులు ద్వారంపూడి అనిత, ద్వారంపూడి ఈశ్వరరెడ్డిల కుమార్తె లక్ష్మిమౌనికరెడ్డిల వివాహం శనివారం తెల్లవారుజాము 4.45 నుంచి 6.15 గంటలలోగా అంగరంగ వైభవంగా జరగనుంది. వివాహం కడప నగరం బైపాస్ రోడ్డు రామాంజనేయపురం వద్ద గల మేడా రఘునాథరెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. శుక్రవారం జరగనున్న ఈ వివాహ రిసెప్షన్‌కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్నారు.



కాబోయే వధూవరులతో వధువు తల్లిదండ్రులు ద్వారంపూడి అనిత, ద్వారంపూడి ఈశ్వరరెడ్డి, వధువు సోదరుడు వెంకటరెడ్డి



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రికను అందచేస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, శ్రీదేవి, సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి









రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించండి

● ఆర్డీవో జాన్ ఇర్విన్

చెన్నూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ గ్రీవెన్స్‌లో వచ్చే రైతుల సమస్యలను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ అధికారులను ఆదేశించారు. చెన్నూరు రెవెన్యూ కార్యాలయానికి గురువారం వచ్చిన ఆయన తహసీల్దారుతో మాట్లాడారు. మండలంలో ప్రస్తుతం 62 వినతులు పెండింగులో ఉన్నాయి కాబట్టి వాటిలో శనివారం నాటికి 20 పూర్తి చేయాలన్నారు. అలాగే రీసర్వే బాగా చేస్తున్నారు కాబట్టి రైతులకు సంబంధించిన భూ సమస్యలు భవిష్యత్తులో తలెత్త కుండా ఈ రీసర్వేలో పూర్తిగా పరిష్కరించాలన్నారు. రీసర్వే జాగ్రత్తగా చేపట్టాలన్నారు.అలాగే రీసర్వే సమయంలో రైతులు రాకపోతే వారికి మరో రెండుమార్లు అవకాశం ఇవ్వాలని, ఎక్కడ ఉన్నా, ఎంత దూరంలో ఉన్నా ఆ భూమి గల రైతుకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ఏయే రెవెన్యూ గ్రామంలో ఎన్నెన్ని సమస్యలు పెండింగులో ఉన్నాయి, వాటిలో క్లిష్టమైనవి ఏమైనా ఉన్నాయా అని సంబంధిత వీఆర్వోలను ప్రశ్నించారు.కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కడప తహసీల్దారు కార్యాలయం తనిఖీ

కడప కలెక్టరేట్, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): కడప తహసీల్దారు కార్యాలయాన్ని ఆర్డీవో జాన్ ఇర్విన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దారు నారాయణరెడ్డి సెలవుపై ఉండటంతో డిప్యూటీ తహసీల్దారు శివారెడ్డి, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలు, రీసర్వే అంశాల ను నాలుగు రోజుల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు.

బీసీ రుణాలకు గడువు పెంపు

కమలాపురం రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : బీసీ రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 15వ తేదీ వరకు గడువు పొడిగించాలని నగర కమిషనరు జగన్నాథం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని బీసీ ఈడబ్ల్యుఎస్, ఈబీసీ, కాపు (కాపు బలిజ, తెలగ, ఒంటరి) కులాలకు చెందిన వారికి బ్యాంకు అనుసంధానంతో సబ్సిడీతో కూడిన రుణాలకు 'ఏపీవోబీఎంఎంఎస్ వెబ్‌సైట్' ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 15 వరకు గడువు ఉందన్నారు. గతంలో 12 వరకు ఉండేదని, ఇప్పుడు 15 వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. కావున కమలాపురం పట్టణ పరిధిలో అర్హత కలిగిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు సంజీవయ్య జయంతి

కడప ఎన్టీఆర్ సర్కిల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె.సరస్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ హాల్‌లో ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, ప్రజలందరు హాజరు కావాలని ఆమె కోరారు.

సరోజినినాయుడిని ఆదర్శంగా తీసుకోవాలి

కడప(వినాయకనగర్),ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి):స్వాతంత్ర సమరయోధురాలు సరోజినినాయుడిని ప్రతి విద్యార్థీ ఆదర్శంగా తీసుకోవాలని జనం కోసం సేవా సాంస్కృతిక, విద్య, క్రీడా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా అన్నారు. సరోజిని నాయుడి జయంతి సందర్భంగా గురువారం జయనగర్‌కాలనీ గర్ల్స్‌హైస్కూల్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాయల్ కరీం సేవా సంస్థ అధినేత అబ్దుల్ రాయల్, కరీముల్లా, విద్యార్థినులు పాల్గొన్నారు.

యూరియాను అందుబాటులోకి తీసుకురావాలి

వేంపల్లె, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె మండలంలోని గ్రామ రైతు సేవా కేంద్రాల్లో గాని, బయట మార్కెట్‌లో గాని యూరియా కొరత ఏర్పడిందని, త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఇడుపులపాయ మాజీ ఉపసర్పంచు చలపతి, రైతులు డిమాండ్ చేశారు. ప్రధానంగా వేంపల్లె, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లె, అలిరెడ్డిపల్లె, తువ్వపల్లె, కుమ్మరాంపల్లె గ్రామాల రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నార న్నారు. తనిఖీలు నిర్వహించి ఉన్న యూరయాను రైతులకు సరఫరా చేయించాలన్నారు. యూరియా తీసుకునే వారు ఇంకో ఎరువును తీసుకోవాలని మెలికపెడుతున్న దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఏఓ రాజజేందప్రసాద్ మాట్లాడుతూ తనిఖీలు చేసి యూరియాను రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. శుక్రవారం నుంచి రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

శేషవాహనంపై శ్రీరంగనాథుడు


శేషవాహనంపై దర్శనమిస్తున్న దేవేరులతో శ్రీరంగనాథస్వామి

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): శేషవాహనంపై కొలువైన శ్రీరంగనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. శ్రీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పూలంగల్ల సర్కిల్‌లో భక్తులకు శేషవాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీరంగనాథుడు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు పులివెందుల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శేషవాహన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్, సరస్వతి విద్యామందిరం పాఠశాల కార్యదర్శి మేడం దినేష్‌కుమార్, పలువురు సంఘ పెద్దలు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి ఈఓ వెంకటరమణలు స్వామివారిని పూజించి ఉత్సవాలను పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణరాజేష్‌శర్మ నేతృత్వంలో అర్చకులు శశిధర్‌స్వామి, రాజసంహాశర్మ, నాగఫణీంద్ర శర్మలు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

రెవెన్యూ ఉద్యోగులపై కలెక్టర్ సీరియస్

కడప కలెక్టరేట్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): భూముల మ్యుటేషన్లు చేస్తామంటూ డబ్బు వసూళ్లకు దిగిన రెవెన్యూలో 20 మంది ఉద్యోగులపై అభియోగాలు రావడంతో కలెక్టర్ శ్రీధర్ సీరియస్ అయ్యారు. ఇంటరాక్టీవ్ రెస్పాన్స్ సర్వీసెస్ (ఐవీఆర్ఎస్)ద్వారా భూముల మ్యుటేషన్లకు సిఫారసు చేసే విషయంలో జిల్లాలో పనిచేస్తున్న 15 మంది వీఆర్వోలు, ఇద్దరు రెన్యూ ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు సర్వేయర్లు రైతుల నుంచి డబ్బు వసూళ్లకు దిగారని కలెక్టర్ దృష్టికి రావడంతో ఆయన హెచ్చరిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేసినట్లు డీఆర్వో విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నారు. ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, అభియోగాలు మళ్లీ వస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించినట్లు పేర్కొన్నారు.

నేడు కడపకు రానున్న మాజీ సీఎం జగన్

కడప కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం కడపకు రానున్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రానికి సమాచారం అందింది. జగన్ ఈనెల 14వ తేదీన 9 గంటలకు తన నివాసం తాడేపల్లి నుంచి బయలు దేరి 9.05 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 9.10 గంటలకు హెలిప్యాడ్‌లో బయలు దేరి 10.40 గంటలకు కడప విమానాశ్రయంకు చేరుకుంటారు. 10.50 గంటలకు అక్కడ నుంచి రోడ్డు మార్గాన బయలు దేరి 11 గంటలకు నగరంలోని మద్రాసు రోడ్డులో ఉండే మేడా రఘునాథరెడ్డి కన్వెన్షన్‌కు చేరుకుంటారు. 11 గంటల నుంచి 11.15 గంటల వరకు శాసన మండలి సభ్యుడు ఎం.వి.రామచంద్రారెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం అక్కడ నుంచి బయలుదేరి 11.25 గంటలకు కడప విమానాశ్రయంకు చేరుకొని 11.30 గంటలకు విమానంలో బెంగళూరు బయలు దేరి 12.30 గంటలకు బెంగళూరు చేరుకుంటారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం: డీవైఎఫ్ఐ

కడప సెవెన్ రోడ్స్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం పాటుపడదామని ఎస్పీ అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో కడప జిల్లా కమిటీ మాదకద్రవ్యాలపై ముద్రించిన పోస్టర్లను గురువారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు, మాదకద్రవ్యాల వంటివాటి జోలికి వెళ్లవద్దని సూచించారు. యువత ఇటువంటి వాటి మోజులో పడి చెడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో గంజాయ, మత్తు పదార్థాల వంటి వాటిని అరికట్టడానికి పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోందన్నారు. యువత చెడు వ్యవసనాల వైపు వెళ్లకుండా డ్రగ్స్ రహిత ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్, జిల్లా మహిళా కన్వీనర్ గురుదేవి తదితరులు పాల్గొన్నారు.

'దమ్ముంటే అవినీతి నిరూపించాలి'

కడప ఎర్రముక్కపల్లె, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దమ్ముంటే అవినీతిని నిరూపించాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డికి వైసీపీ నేతలు సవాల్ విసిరారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ వాసు అని స్పష్టం చేశారు. గురువారం కడప నగరం మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా క్యాంప్ కార్యాలయంలో వైసీపీ అధికార ప్రతినిధి జయచంద్ర, ఉపాధ్యక్షుడు దాసరి శివ, విలేకరులతో మాట్లాడుతూ 'నీరు-చెట్టు' పేరిట దోచుకున్నదెవరో ప్రజలకు తెలుసన్నారు. మదనపల్లెలో ఫైళ్లు కాల్చివేసిన కేసులో ఉన్న వ్యక్తిని కమిషనర్‌గా వేసుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. వ్యవస్థలు మీ చేతుల్లోనే ఉన్నప్పుడు ఎందుకు అవినీతి నిరూపించలేకపోయారన్నారు. దళితవాడల్లో, బీసీ కాలనీల్లో తక్కువ ధరకు నీరు అందిస్తే దానికి అవినీతి మరక అంటించడం అవివేకమన్నారు. పైసా నిధులు తేలేకపోయిన మీరు అవినీత గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతి చెందిన నాగేంద్ర (ఫైల్)

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామానికి చెందిన ఎల్లమ్మగారి నాగేంద్ర (45) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... పులివెందుల నుంచి బలపనూరు వెళుతున్న నాగేంద్రను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. నాగేంద్ర జేసీబీతో పనులు చేయించేవాడు. రోజు మాదిరిగానే జేసీబీ పనిముట్ల కోసం పులివెందులకు వచ్చి తిరిగి బలపనూరు వెళుతుండగా స్థానిక ఆర్డీవో కార్యాలయం సమీపంలో గురువారం రాత్రి 8గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక ప్రజలు 108కు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకున్నారు. అంతలోపే నాగేంద్ర మృతి చెందారు. మృతుడికి భార్య కుమార్తె, కొడుకు ఉన్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల ట్రాఫిక్ సీఐ హాజీవల్లి తన సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుని వివరాలు తెలుసుకుని వారి బంధువులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

గ్యాంబ్లింగ్ స్థావరాలపై పోలీసుల దాడులు

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి):పట్టణ పరిధిలోని వెంకటాపురం గ్రామ పొలాల్లో జూదమాడుతున్న స్థావరాలపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో లక్షల్లో డబ్బు పట్టుబడినట్లు తెలుస్తోంది. కానీ పోలీసులు కేవలం రూ.35వేలు మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారు. వివరాలిలా ఉన్నాయి.. గురువారం మధ్యాహ్నం పోలీసులకు అందిన సమాచారం మేరకు పట్టణ సీఐ నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు అరటి తోటలో జూదమాడుతుండగా దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని 9 వాహనాలను, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరసింహులు తెలిపారు. పులివెందులకు చెందిన క్రిష్ణ, వేంపల్లె మండలం రామిరెడ్డిపల్లెకు చెందిన శ్రీనివాసులురెడ్డి, వేంపలె మండలం ముత్తుకూరుకు చెందిన క్రిష్ణారెడ్డిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.35వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. మధ్యాహ్నం సంఘటన జరిగితే సాయంత్రం వరకు అధికార పార్టీ నాయకుల ఒత్తిడి వల్ల మీడియాకు వెల్లడించకుండా దాచడంపై అనుమానాలకు తావిస్తోంది. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో దొరికింది కొండంత అయితే గోరంత చూపుతన్నారనే విమర్శలున్నాయి.

మట్కా బీటరు అరెస్టు.. రూ.50వేలు నగదు స్వాధీనం

పట్టణంలో మట్కా ఆడుతున్న మట్కాబీటరును అరెస్టు చేసి రూ.50వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ నరసింహులు తెలిపారు. గురువారం పట్టణ పరిధిలోని చిన్నకొండప్పకాలనీలో మట్కా ఆడుతున్న వెంకటస్వామిని అరెస్టు చేసి వారి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

'ఎంకామ్ లెటరల్ ఎంట్రీ వైవీయూ పరిధిలో లేదు'

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఎంకామ్ లెటరల్ ఎంట్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల అనుమతి ఇవ్వడం తమ పరిధిలో లేదని, విషయం తెలుసుకోకుండా విద్యార్థులు రాద్ధాంతం చేస్తున్నారని వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పద్మ స్పష్టం చేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సులకు అనుమతి ఇవ్వాల్సింది ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి అని వెల్లడించారు. విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సులకు అనుమతి ఇవ్వాలని వైవీయూ కాలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ, విశ్వవిద్యాలయ ప్రవేశాల సంచాలకుల కార్యాలయ అధికారులు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళ్లి రెప్రజెంటేషన్ చేశారని తెలిపారు. వారు ఈ విద్యా సంవత్సరం విశ్వవిద్యాలయం మినహా ఇతర కళాశాలలకు అనుమతులు ఇవ్వడం లేదని స్పష్టం చేశారని తెలిపారు. అది కూడా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవాలని ఆ తర్వాత వారి అనుమతితో విశ్వవిద్యాలయ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వెళ్లి కళాశాల వసతులు పరిశీలించి రిపోర్టు ఇచ్చాక అనుమతులు వస్తాయన్నారు.













ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి : కమిషనర్



కార్యక్రమంలో పాల్గొన్న దుకాణదారులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు

కమలాపురం రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ నిషేధ కార్యక్రమానికి వ్యాపారస్తులు, వినియోగదారులు సహకరించాలని మున్సిపల్ కమిషనరు పగడాల జగన్నాథం తెలిపారు. గురువారం స్థానిక 2వ వార్డు సచివాలయంలో దుకాణదారులు, వ్యాపార సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకంతో అనేక దుష్ప్రభావాలు కలుగుతాయని, ఆ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు, పేపరు కవర్లు, గ్లాసులు వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యాపార సంస్థల ప్రతినిధుల సహకారం ఉంటే ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నిషేధిస్తామన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు విక్రయిస్తే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యాపార సంస్థల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత చదువుపై అవగాహన పెంచుకోవాలి



ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీని సందర్శిస్తున్న కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు

వేంపల్లె, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో ఏమి చదవాలి, ఎక్కడ చదివితే బాగుంటుంది అనే విషయాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త తెలిపారు. గురువారం కడప పీఎం కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీని సందర్శించారు. ఏఓ రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్ ఆ విద్యార్థులకు ట్రిపుల్‌ఐటీని చూపిస్తూ అవగాహన కల్పిచారు. ఇక్కడ ఏయే తరగతులు నిర్వహిస్తారు.. అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యప్రసాద్, రాజేశ్వరి, నూర్జహాన్, కస్తూరి, ప్రతిమ, చంద్రిక, శ్రీలత, రమేష్, గంగరాజు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

నీటిపొదుపుతోనే బంగారు భవిష్యత్తు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంజీవరెడ్డి

లింగాల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): నీటిని పొదుపుగా ఉపయోగించుకుంటే భవిష్యత్తు బంగారం అవుతుందని టీడీపీ నాయకుడు దేవిరెడ్డి సంజీవరెడ్డి అన్నారు. లింగాల మండలం పెద్దకుడాల గ్రామ స చివాలయంలో గురువారం వాటర్ షెడ్ యాత్ర 2024-25పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణపై అవగాహన, వాటర్ షెడ్ పథకం ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలను అధికారులు వివరించారు. ఎంపీడీఓ శ్రీనివాసులురెడ్డి, ఏపీఓ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకం సురక్షితం : ఎస్ఐ



వాహనదారులకు సూచనలు ఇస్తున్న వన్‌టౌన్ ఎస్ఐ అమర్‌నాథరెడ్డి

కడప క్రైం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ వాడకం ద్వారా సురక్షితంగా ఉండవచ్చని వన్‌టౌన్ ఎస్ఐ అమర్‌నాథరెడ్డి అన్నారు. హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై గురువారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓవర్‌లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకెన్‌డ్రైవ్, సెల్‌ఫోను డ్రైవింగ్ తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని, రోడ్‌సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా కోరారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

● డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు

కడప కలెక్టరేట్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారులు చెప్పే మాయమాటలను నమ్మిమ మోసపోవద్దని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది వైద్యశాఖలో నోటిఫికేషన్ నెంబరు2023/జూన్‌లో ఒప్పందం ప్రకారం స్టాఫ్ నర్సులు ద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించామన్నారు. మెరిట్ లిస్టను 'కడప.ఏపి. జీవోవి.ఇన్'లో అప్లోడ్ చేసినట్లు ఆయన తెలిపారు. మెరిట్ లిస్టు ఆధారంగా తీసుకొని అశోక్ కుమార్ అనే వ్యక్తి 9038108948, 9951465818 ఫోన్ నెంబర్ల ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఫోన్ పే ద్వారా డబ్బు వసూలు చేస్తున్నట్లు అభ్యర్థులు ఫిర్యాదు చేశారన్నారు. ఇలా ఉద్యోగలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడే వారిపై పోలీ సులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. నోటిఫికేషన్ గడువు కూడా ముగిసిందన్నారు. ఉద్యోగాలు కేవలం ప్రతిభ ఆధారంగానే దక్కుతాయని, ఇందులో ఎలాంటి మినహాయింపు లేదని స్పష్టం చేశారు. కావున ఉద్యోగాలు ఇప్పించడం ఎవరివల్లా కాదన్నారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దని డీఎంఅండ్ హెచ్‌ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
కడప - C.O.: 99854 04960
పులివెందుల - S.R.: 95812 61647
D.C.M.: 99854 11184



భూగర్భ శాస్త్ర విభాగపు హెడ్ ఆచార్య వంగల సునీతకు రెండు పేటెంట్లు



సునీతను అభినందిస్తున్న వీసీ కృష్ణారెడ్డి

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయ భూగర్భశాస్త్రం విభాగపు హెడ్ ఆచార్య వంగల సునీతకు రెడు పేటెంట్లు లభించాయి. కృత్రిమ మేధ ఆధారిత మురుగునీటి శుద్ధి పరికరం అలానే లెడ్ టాక్సిసిటీ డిటెక్షన్ అండ్ క్లీనింగ్ మెషీన్ ఆవిష్కరణలకు యునైటెడ్ కింగ్‌డమ్ పేటెంట్లు లభించాయి. కృత్రిమ మేధ ఆధారిత మురుగు నీటి శుద్ధి పరికరం వల్ల వ్యర్థ జలములో కలుషితములు పరిమితులను అంచనా వేసి దానికి తగ్గట్లుగా యంత్రం పనితీరును ఆప్టిమైజ్ చేసి, తద్వారా సమయం, ఖర్చు ఆదా అవుతుంది. ఈ బృందంలో ఆచార్య సునీతతో పాటు ఇతర సభ్యులు బాలాజీ, బండి మురళీధరరెడ్డి, జి.శ్రావ్యసాయి, మన్నల ప్రసాద్ ఇంకా వై.సుదర్శనరెడ్డి ఉన్నారు. ఈ పేటెంట్ రావడం పట్ల విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రిన్సిపాల్ ఆచార్య రఘునాథరెడ్డి, జియాలజీ విభాగపు ఆచార్యులు రఘుబాబు, జయరాజు, శ్రీనివాసగౌడ్, పీఆర్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ప.సరిత హర్షం వ్యక్తం చేశారు.



ఆర్ట్స్ కళాశాలలో ఎంకామ్ లెటరల్ ఎంట్రీకి అనుమతి ఇవ్వాలి

● కళాశాల ఎదుట ఏఐఎస్‌ఎఫ్

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ఆర్ట్స్ కళాశాలలో ఎంకామ్ లెటరల్ ఎంట్రీకి అనుమతి ఇవ్వాలని ఏఐఎస్‌ఎఫ్ డిమాండ్ చేశారు. గురువారం కడప నగరం ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.వలరాజు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా 3 సంవత్సరాల డిగ్రీ అని నాలుగు సంవత్సరాలు చేసి అదే కళాశాలలో ఎంపిహెచ్ఎస్ హానర్స్ ఐదవ సంవత్సరానికి చదవడానికి అనుమతి లేదంటూ యూనివర్సిటీ అధికారులు చెప్పడం విచిత్రంగా ఉందని, అధ్యాపకులు ఉండి, తరగతి గది ఉండి, యూనివర్సిటీ అధికారులు అనుమతి ఇవ్వకపోవడం దారుణమైందన్నారు. ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు అనుమతి ఇవ్వకపోతే పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శివశంకర్, ఎల్‌చంద్ర, బి అరుణ్, నాగార్జున, సాయి, మధు, సాయిరామ్, హరిప్రసాద్, నరసింహ పాల్గొన్నారు.

డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్లు వాడరాదు

చాపాడు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సెల్‌ఫోన్లు వాడరాదని ఆర్టీఓ మురళీధర్ అన్నారు. సీబీఐటీ కాలేజీలో గురువారం 36వ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్లు, ప్రమాదాలు వాటి నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు సిగ్నల్స్ గమనించి డ్రైవింగ్ చేయాలన్నారు. జీబ్రా క్రాసింగ్ వద్ద వాహనాలు నిదానంగా నడపాలన్నారు. కారు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పకుండా సీటుబెల్టు ధరించాలన్నారు.

ఘనంగా సుల్తాన్‌బాబా గంధోత్సవం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కన్నెలూరులో గురువారం హజరత్ సుల్తాన్‌బాబా ఉరుసు మహోత్సవాల్లో భాగంగా గంధోత్సవం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పాతెహా చేసి మొక్కుకున్నారు. కన్నెలూరులో సుల్తాన్‌బాబావారి ఉరుసు మహోత్సవాల్లో భాగంగా రాత్రి అచ్చుకట్ల దస్తగిరిసాహెబ్ ఇంటి నుంచి పక్కీర్ల మేళతాళాలతో గంధం బయల్దేరింది.

మహాసభను జయప్రదం చేయాలి

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): తాగు, సాగునీటి సాధనకోసం ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో నిర్వహించే ప్రాంతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. కార్యాలయంలో ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభ పోస్టర్ల ను ఆవిష్కరించిన జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య మాట్లాడుతూ సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాంతీయ ప్రాజెక్టుల మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, ఎస్‌ఆర్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



బిల్లులు చెల్లించి పనులు చేసుకోండి



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

చక్రాయపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాయచోటి-వేంపల్లె జాతీయ రహదారిపై జరుగుతున్న కాంట్రాక్టు పనులకు సంబంధించి బిల్లులు చెల్లించిన తర్వాతే పనులు చేసుకోవాలని కాంట్రాక్టర్లు, కార్మికులు, బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం గండి క్షేత్రం సమీపంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి-వేంపల్లె జాతీయ రహదారి పనులను ఎస్‌ఆర్‌కే కంపెనీ దక్కించుకొని పనులు చేస్తుండగా కాంట్రాక్టర్ మృతిచెందడంతో ఆ పనులు ఆగిపోయాయన్నారు. ఆ తర్వాత జీఎస్‌సీ కంపెనీ, సునీల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు పనులు చేశాయన్నారు. కాంట్రాక్టర్లు మారారు తప్ప పనులు వేగవంతం కాలేదన్నారు. కాకినాడకు చెందిన కాంట్రాక్టర్ సునీల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారు పనులు చేశారన్నారు. అలాగే జీఎస్‌సీ కంపెనీ వారు కూడా పనులు చేశారన్నారు. అప్పట్లో అక్కడ పనిచేసే వర్కర్లకు గాని, ఉద్యోగులు గాని, బయటి నుంచి వచ్చిన జేసీబీలకు, కాంట్రాక్టర్లు, హిటాచీ, దోజర్లు, కిరాణాదుకాణాల వారికి, పెట్రోల్ బంకుల వారికి లక్షలాది రూపాయల బాకీ ఉన్నారన్నారు. దాదాపు రూ.238కోట్లు కాగా కేవలం రూ.30కోట్ల పనులు చేసినట్లు తెలుస్తోందని తెలిపారు. అయితే కొత్తగా పీడీఆర్ అనే సంస్థ పనులు చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో ముందు పనిచేసిన సునీల్ కంపెనీ వారు ఆందోళనవ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.3కోట్లు పనిచేశామని, బిల్లులు వస్తేనే పనులు చేసుకోవాలని తెలిపారు. కూలీలు, ఉద్యోగులు, ఇతరత్రా పనులు చేసిన వారు కూడా బిల్లులు చెల్లించక రోడ్డున పడ్డారన్నారు. త్వరలో బిల్లులు చెల్లించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాంట్రాక్టర్ సునీల్ కంపెనీ అధినేత సునీల్ మాట్లాడుతూ మా కంపెనీ తరపున రూ.3కోట్ల పనులు చేశామని, మేము చేసిన పనులకు ప్రస్తుతం ఉన్న వారు బిల్లులు పెట్టుకుంటున్నారన్నారు. మాకు న్యాయం చేయాలని కోరారు. ఎస్‌ఆర్‌కే కంపెనీ నుంచి అగ్రిమెంట్ తీసుకొని పనులు చేశానన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd Vempalli branch issues the following notice to the general public. My client intend to grant loan to **Smt. Juturu Usha Rani, W/o Madhusudhan Reddy,** residing at D. No1-108 Sangalapalli village Veerapunayinipalli, YSR Kadapa district under by mortgage. As such if anyone has any claims,objections charges or mortgages sale agreements , court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the regard. **SCHEDULE OF THE PROPERTIES :** YSR Dist Kadapa Registration dist, Vempalli Sub District, Vempalli Grama Panchayat Board Area S.No. 775/2 Vempalli Mandal Village YSR Dist an Extent of 1.38 Cents or 95 Sq. Yards out of it 95 sq yards with in the following boundaries: East : Open site sold by executants to others ; West : 38 feet naga basi reddy, North : 18 feet rastha; South : open sit Lomada Dharama Reddy


A. PRATHAP REDDY
ADVOCATE, PULIVENDULA



అసెంబ్లీని ఫ్రీజోన్‌గా ప్రకటించాలి : తులసిరెడ్డి

కడప కలెక్టరేట్‌చ ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సచివాయం, అసెంబ్లీ, ప్రభుత్వ ప్రధానకార్యాలయాలన్నీ 3వ జోన్ పరిధిలో ఉండడంతో ఎంతోమంది ఉద్యోగ అవ కాశాలు కోల్పోతున్నారని, వాటిని ఫ్రీ జోన్‌గా ప్రకటించా లని పీసీసీ అధికార ప్రతి నిధి, మాజీ ఎంపీ తులసిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫ్రీజోన్‌గా ప్ర కటించారని, ఇపుడెందుకు ప్రకటించడం లేదని ప్రశ్నిం చారు. మోదీ, ట్రంప్, అదానీలది అనైతిక బంధం అన్నా రు. మోదీకి భారత మాత, దేశ ప్రజల కంటే అదానీ ముఖ్యమని దుయ్యబట్టారు. అదానీ మోదీ ఆత్మ అనే విషయం తేలిందన్నారు. అమెరికా నుంచి 104 మంది భారతీయులను మన దేశానికి పంపే విషయంలో అమె రికా అధికారులు వ్యవహరించిన తీరు గర్హనీయమన్నా రు. చేతులకు, కాళ్లకు సంకెళ్లు వేసి సైనిక రవాణా విమానంలో పశువుల కంటే హీనంగా వదిలి వెళ్లారన్నా రు. ఇంతటి దారుణానికి వడిగట్టిన అమెరికా తీరును ప్రధాని మోదీ అడ్డుకోవడంలో కానీ, నిరసన తెలిపే విషయంలో కానీ వెనుకంజ వేయడం దారుణమన్నారు.

ట్రంప్ తన స్నేహితుడంటూ గొప్పలు చెప్పే మోదీ తమ దేశ పౌరులను కట్టు బానిసలుగా తీసుకొస్తే పల్లెత్తు మాట అనకపోగా, అదానీ కోసం దేశ పరువు, ప్రతిష్ఠను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు జగన్ అవినీతిని వెలికితీసే పనిలో ఉందని, అదానీ అవినీతిపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్‌ఏ సత్తార్, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, శ్యామలమ్మ, నాగరత్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ పేపర్లు పోయినవి

కడపజిల్లా వీరపునాయునిపల్లె గ్రామానికిచెందిన సగిలి చిన్న కేశిరెడ్డి S/o యస్.పెద్దవీరారెడ్డి గారి ఫ్యామిలి పెన్షన్ పేపర్లు పోయినవి. పెన్షన్ I.D. నెంబర్ 8251 PPO-14-SGC-005473 ఎవరికైనా దొరికినచో ఈసెల్‌నెంబర్‌కు ఫోన్ చేయగలరు. సగిలి లక్ష్మీదేవి, సెల్ నెంబర్ : **94416 48375**

Ajc-000

పాస్‌పోర్ట్ పోయినది

కడపజిల్లా చక్రాయపేట (మం.) బురుజుపల్లె గ్రామానికి చెందిన పెండమ్ ధనంజనేయ S/o పి. గంగయ్య పాస్‌పోర్ట్ నెంబర్ C0265740, 10-2-2025 వ తేదీన చక్రాయపేట మండలం బురుజుపల్లె మరియు నాగులగుట్టపల్లి మార్గమధ్యలో పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ దొరికినచో ఈ సెల్ నెంబర్‌కు ఫోన్ చేయగలరు. సెల్ నెంబర్ 93471 91830

Ajc-000

PASSPORT LOST

I, Shaik Haseena W/o Shaik Mahammad Shafi, R/o D.No. 6-3-390, Noor Basha Colony, Gopavaram Mandal, Badvel Municipality, YSR Kadapa District, A.P. have lost my Indian Passport (No. L9555249) issued by Hyderabad Passport Authorities on 12/02/2025 at Badvel Bus-Stand while Travelling for Xerox Purposes. if found, please contact at above address orcall **M:81848 05827**

AJC-230438

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

10th/INTER (NIOS)

MPC, Bi.P.C., M.Bi.P.C. C.E.C., H.E.C. కేవలం 5పేపర్లు మాత్రమే. Exams: October. SEA ACADEMY, Y-Junction, Kadapa. Cell : 99493 93809, 7674090494

Ajc-230625

CHANGE OF NAME

★ I, THETTU SALMA(old Name), W/o Thettu Kareemulla,53/135, Ravindra Nagar, Kadapa, YSR Dist, A.P, India, Have changed my name to 'TETHU SALMA' (New name) AJH-003034

CHANGE OF NAME

★ I, SHEK ZAFARVALLI (OLD NAME) S/O SHEK CHANDBASHA. R/o 16/121, Thirumala Nayuni Peta, Proddatur-516360, YSR Dist, A.P. Now I am Changed my Name to SHAIK ZAFAR VALLI. Hence forth, I will be Known as SHAIK ZAFAR VALLI. AJH-003036

CHANGE OF NAME

★ I, KAPACHA SADHAK ALI (OLD NAME) S/O KAPACHA BABJAAN. R/o 15/827,828, ZINNA ROAD, Proddatur-516360, YSR Dist, A.P. Now I am Changed my Name to KAPACHA SADAK ALI. Hence forth, I will be Known as KAPACHA SADAK ALI. AJH-003035

బంగారం కొనబడును

మీబంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులోవున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ **7382114647**

AJA- 226814

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

వైభవంగా జరుగుతున్న విజయదుర్గాదేవి బ్రహ్మోత్సవాలు



కోలాటం ఆడుతున్న భక్తులు... వృషభ వాహనంలో ప్రదక్షిణ చేస్తున్న అమ్మవారు

కడప కల్చరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కడప నగర బిల్టప్ సర్కిల్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. అందులో భాగంగా మూడవ రోజైన గురువారం ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం, నిర్వహించారు. ఆలయ యాగశాలలో భక్తులకు చండీహోమం, ఆలయ శ్రీచక్రమండపంలో నవావరణ శ్రీ చక్రార్చనలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా బక్తులు కోలాట నృత్యాలు ప్రదర్శించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు అమ్మవారికి ప్రత్యేక అభిషేకం

ఈనెల 14న శుక్రవారం మాఘ బహుళ విదియ జగన్మాత శ్రీ విజయదుర్గాదేవి కడపలో కొలువుదీరిన పర్వదినం సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేకం, సాయంత్రం 4 గంటలకు అమ్మవారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుంది. రాత్రి 8 గంటలకు అమ్మవారు నగరోత్సవం గావించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

కావున భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.




ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



సమావేశానికి హాజరైన ఆటో డ్రైవర్లకు సూచనలిస్తున్న ఇన్‌చార్జ్ డీటీసీ ప్రసాద్

సికెదిన్నె, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వాహనం నడిపేటప్పుడు ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని ఇన్‌చార్జి డీటీసీ కె.ప్రసాద్ తెలిపారు. స్థానిక ఉపరవాణా శాఖ కార్యాలయంలో గురువారం ఆటో డ్రైవర్లకు 36వ జాతీయ రహదారి భద్రత సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపి ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా చూడాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్, ఫిటెనెస్ కలిగి ఉండాలన్నారు. ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోకుండా సామర్థ్యం మేరకే వాహనంలో ఎక్కించుకోవాలన్నారు. ట్రాఫిక్ సీఐ జావీద్ మాట్లాడుతూ చిన్నపిల్లలు, ఇతరులకు ఆటోలను బాడుగకు ఇచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఆటోలపై భారీ లగేజీలు వేసి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్ విజయభాస్కర్, ప్రసాద్, శ్వేత, లక్ష్మీప్రసన్న ఆటో డ్రైవర్లకు ట్రా ఫిక్ నియమాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఎస్ ఐ అరుణ్ రెడ్డి, ఏపీఎస్‌ఆర్‌టీసీ డీఎం డిల్లీరావు పాల్గొన్నారు.



పశువైద్యశాలకు తాళం వేసి విద్యార్థుల నిరసన

ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామంలో ఉన్న పశువైద్య కళాశాలలోని పశువైద్యశాలకు తాళం వేసి విద్యార్థులు నిరసన తెలిపారు. విద్యార్థులు సమ్మె చేపట్టి 10రోజులైనా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో గురువారం మూగజీవాలకు అందించే సేవలను రెండు గంటలు నిలిపి పశువైద్యశాలకు తాళం వేసి నిరసన తెలిపారు. ఈవిషయం తెలిసి ఫోరం ఆఫ్ రిజిస్ట్రార్ టీచర్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి కళాశాల వద్దకు చేరుకుని విద్యార్థులతో సంప్రదించారు. విద్యార్థులకు అందించే ఉపకార వేతనంపై స్పష్టమైన హామీ వచ్చే వరకూ నిరసన విరమించబోమని విద్యార్థులు తేల్చిచెప్పారు. మూగజీవాలకు అందే సేవలను నిలిపివేయడం భావ్యం కాదని ఆయన సూచించారు. తదనంతరం విజయవాడలోని ఏపీ వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ లక్ష్మయ్యతో ఫోన్‌లో మాట్లాడించగా ఆయన రెండు మూడు రోజుల్లో విద్యార్థుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. దీంతో మూసివేసిన పశువైద్యశాలను తెరచి కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన షామియానాల కింద కూర్చుని విద్యార్థులు సాయంత్రం వరకు నిరసన కొనసాగించారు.



పశువైద్యశాల ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

రూ.10కోట్ల భూమి కబ్జా



- డీకేటీ స్థలం ఆక్రమించి లేఅవుట్
- వైసీపీ నేతకు.. టీడీపీ నేతల సహకారం
- అనుమతులు లేకుండా 4.80 ఎకరాలలో ప్లాట్లు
- చకచకా ఇంటిపన్నులు.. కరెంట్ మీటర్లు



చింతకొమ్మదిన్నె రెవెన్యూ పొలం 887/4 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ డీకేటీ భూమిలో అక్రమ లేఅవుట్‌లో వెలసిన రేకుల షెడ్

కడప రూరల్, ఫిబ్రవరి 13: ఆయన ఓ వైసీపీ నేత. గత వైసీపీ ప్రభుత్వంలో చక్రం తిప్పారు. ఎస్సీలకు ఇచ్చిన రూ.10 కోట్ల విలువ చేసే దాదాపు 4.80 ఎకరాల డీకేటీ భూమిని సొంతం చేసుకున్నారు. అధికారులను తమ చెప్పుచేతుల్లో ఉంచుకుని అనుమతులు లేకుండా చకచకా ప్లాట్లు వేశారు. వెంటనే విక్రయాలూ మొదలుపెట్టారు. 2024లో సాధారణ ఎన్నికల కోడ్ అమలు కావడంతో విక్రయాలు అనుకున్న ప్రకారం ముందుకు సాగలేదు. ఎన్నికల ఫలితాల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో సదరు వైసీపీ నేత టీడీపీ నేతల సహకారం కోసం పావులు కదిపారు. అతడు ఇచ్చిన ఆఫర్‌కు లొంగిన టీడీపీ నేతలు.. అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి వైసీపీ నేత వేసిన అక్రమ లేఅవుట్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన రేకుల షెడ్లకు చకచకా ఇంటిపన్నులు, కరెంట్ మీటర్లు ఇప్పించారు. నియోజకవర్గ ముఖ్యనేత అక్రమ కట్టడాలకు ఇంటిపన్నులు ఇప్పించిన వ్యవహారంపై ఆరాతీశారు. సదరు వ్యవహారంపై ముఖ్యనేత ఆగ్రహించారు. దీంతో నాయకులు, అధికారులు ఖంగుతిన్నారు.

డీకేటీ భూమి కోసం పార్టీ ఫిరాయింపు

చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 887/4, 887/6, 887/7, 887/8, 887/9లలో 4.80 ఎకరాల ప్రభుత్వ డీకేటీ భూమిని ఎస్సీలకు ఇచ్చారు. సదరు భూమి కడప నగరం సమీపంలోని ఆర్టీవో, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, ఊటుకూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం మధ్యలో ఉంది. ఇక్కడ సెంటు ధర రూ.3లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పలుకుతోంది. దీంతో సదరు భూమి విలువ రూ.కోట్లకు చేరడంతో దీనిపై ఆ వైసీపీ నేత కన్ను పడింది. అనుకున్న పని సాగించడం కోసం అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరులలో ఒకరుగా ఉన్న ఆయన వైసీపీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీలో చేరిన వెంటనే ఎస్సీలకు కేటాయించిన 4.8 ఎకరాల ప్రభుత్వ భూమిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. అనుమతులు లేకుండా లే అవుట్ వేశారు. అక్కడక్కడ రేకుల షెడ్లు ఏర్పాటుచేసి అనుమతులు ఉన్నట్లు ప్రచారం సాగించారు. దీనికి టీడీపీ నేతలూ సహకరించారు. ఈ మేరకు మిగిలిన ప్లాట్ల విక్రయాలను మొదలుపెట్టారు. అనుమతులు లేకుండా వేసిన లే అవుట్‌లోని కట్టడాలకు ఇంటిపన్నులు, కరెంటు కనెక్షన్ ఇప్పించాడు. చింతకొమ్మదిన్నె రెవెన్యూ, పంచాయతీశాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. ప్రభుత్వ భూములను అక్రమిస్తున్నా.. అందులో అనుమతులు లేకుండా వెంచర్లు వేసి ప్లాట్లను విక్రయిస్తున్నా పట్టించుకోవడం లేదు.

నిబంధనల ప్రకారం చర్యలు : డీపీవో

అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పంచాయతీశాఖ జిల్లా అధికారి(డీపీవో) రాజ్యలక్ష్మి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలోని 877/4 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్‌లోని రేకుల షెడ్లకు పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్నులు ఇచ్చినట్లు తమ దృష్టికి రాలేదన్నారు. దీనిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



కబ్జాకు గురైన భూములను పరిశీలిస్తున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

డిజిటల్ మ్యాప్ లేకుండా ఏం చేస్తున్నారు?

- ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

బి.కోడూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రికార్డుల మెయింటెనెన్స్ సక్రమంగా లేదని, డిజిటల్ మ్యాప్ లేకుండా ఏం చేస్తున్నారంటూ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బి.కోడూరు మండల పర్యటనకు వచ్చిన ఆయన మొదట పెదుళ్లపల్లె వాటర్‌షెడ్డు కింద చేసిన పనులను పరిశీలించారు. డిజిటల్ మ్యాప్ ఇవ్వమని కలెక్టరు అడిగారు. వాటర్‌షెడ్డు అధికారుల వద్ద లేకపోవడంతో ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పెదుళ్లపల్లెకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. బద్వేలు-పోరుమామిళ్ల మెయిన్ రోడ్డు నుంచి పెదుళ్లపల్లెకు వేసిన తారురోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని, తిరిగి తారురోడ్డు వేయించాలని వారు అడిగారు. వర్షాలు వచ్చినప్పుడల్లా సిమెంటు రోడ్ల మీద నీళ్లు నిలబడి దోమలు ఎక్కువై రోగాలు వస్తున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆ గ్రామంలో డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తామని, అలాగే మెయిన్‌రోడ్డు నుంచి తారురోడ్డు వేయించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేతో తీవ్రంగా నష్టపోయామని పలువురు బాధితులు వాపోయారు. నెలలోపు మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. ఈయన వెంట డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, పీఆర్ డీఈ, వాటర్‌షెడ్డు ఏపీవో వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధి ఏపీవో రాజాసాహెబ్, పీఆర్ ఏఈ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన పొలాల పరిశీలన

బి.కోడూరు మండలంలోని మున్నెల్లి రెవెన్యూ గ్రామ పొలంలో సర్వే నెంబర్లు 2736, 2737లలో కబ్జాకు గురైన పొలాలను కలెక్టర్ పరిశీలించా రు. ఇక్కడ కబ్జాలు ఎక్కువగా జరిగాయని, ఎవరెవరు ఎంత కబ్జా చేశారో వెంటనే వారి పేర్లు సేకరించి తనకు తెలపాలని అన్నారు. ఈయ న వెంట బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, బి.కోడూరు తహశీల్దారు మధు నాయక్, మండల సర్వేయర్ రక్షిత తదితరులు పాల్గొన్నారు.

బాగా చదువుకుని

ఆదర్శంగా నిలవాలి

- ఎస్పీ అశోక్‌కుమార్



విజేతలతో ఎస్పీ అశోక్‌కుమార్, తదితరులు

కడప క్రైం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పోలీసు సిబ్బంది పిల్లలు చక్కగా చదువుకోవడంతో పాటు, క్రీడలు, చక్కటి హాబీస్ అలవరుచుకోవాలని, అత్యున్నత స్థానాలకు చేరుకుని సమాజంలో నలుగురికి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ ఏజీ అశోక్‌కుమార్ ఆకాంక్షించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పోలీసు సిబ్బందికి, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, పోలీసు కుటుంబాల చిన్నారులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గురువారం పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వ్యాసరచన పోటీలను జిల్లావ్యాప్తంగా నిర్వహించామని, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాశ్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్‌ఐలు ఆనంద్, టైటస్, వీరేశ్, శ్రీశైలరెడ్డి, డీపీవో ఏవో జ్యోతి, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌నాయక్, ఆర్‌ఎస్‌ఐలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహంతో తల్లిదండ్రుల ఆందోళన

- అదాని కంపెనీ వద్ద ఉద్రిక్తత



అదానీ కంపెనీ వద్ద ఆందోళన చేస్తున్న విశ్వనాథ్ బంధువులకు సర్ది చెపుతున్న పోలీసులు

కొండాపురం, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరుమలాయపల్లె గ్రామానికి చెందిన బలరామయ్య కుమారుడు విశ్వనాథ్ (15) అదానీ కంపెనీకి నీళ్లట్యాంకర్‌తో నీళ్లు తీసుకెళ్తుండగా బుధవారం మృతిచెందాడు. కంపెనీకి నీళ్లు తీసుకెళుతుండగానే తమ కుమారుడు మృతి చెందాడని, తమకు పరిహారం చెల్లించాలని గురువారం రాత్రి వరకు రాగికుంటలోని కంపెనీ వద్ద తల్లిదండ్రులతో పాటు వారి బంధువులు ఆందోళనకు దిగారు. చేతికొచ్చిన కుమారుడు చనిపోతే కంపెనీ నుంచి ఉలుకు, పలుకూ లేదంటూ వారు బాలుడి మృతదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి ఆందోళన చేశారు. పరిహారం చెల్లించకపోతే పనులు జరగనివ్వమని తేల్చి చెప్పారు. దీంతో అదానీ కంపెనీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కొండాపురం సీఐ మహమ్మద్ రఫీ, తాళ్లప్రొద్దుటూరు కొండాపురం ఎస్సైలు హృషికేశ్వర్‌రెడ్డి, విద్యాసాగర్‌తో సహా పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని రాత్రి 8గంటల వరకు చర్చలు జరిపారు. శుక్రవారం మాట్లాడదామని తల్లిదండ్రులకు సర్దిచెప్పారు. అదానీ కంపెనీ శుక్రవారం లోపల తమకు పరిహారం చెల్లించకపోతే మరొకసారి ఆందోళనకు దిగుతామని విశ్వనాథ్ బంధువులు హెచ్చరించారు. అదానీ కంపెనీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. విశ్వనాథ్ మైనర్ కాబట్టి ప్రభుత్వం నుంచి పరిహారం వస్తుందో లేదో తెలియదని, మానవతా దృక్పథంతో పరిహారం చెల్లించాలని పోలీసులు కంపెనీతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

నీటి పన్ను వసూళ్లపై కదలిన అధికారులు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో నీటి పన్ను బకాయిలు రూ.4.88 కోట్లు ఉందని, పన్ను వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడంపై ఆంధ్రజ్యోతిలో రెండురోజుల క్రితం వచ్చిన 'పన్నువసూళ్ళలో నిర్లక్ష్యం' కథనానికి మున్సిపల్ వాటర్‌వర్క్స్ అధికారులు స్పందించారు. బుధ, గురువారాల్లో పట్టణంలోని పలు ప్రాంతాల్లో మొండి బకాయిలున్న వారి ఇంటి కొళాయి కనెక్షన్లు తొలగించారు. ప్రతిరోజు నీటి పన్ను బకాయిలున్న వారి ఇంటికి వెళ్లి పన్నులు కట్టమని అడుగుతామని, స్పందించని ఇంటి యజమానుల కొళాయి కనెక్షన్లు తొలగిస్తున్నామని వాటర్ వర్క్స్ డీఈ దస్తగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ ఏఈ సురేంద్రరెడ్డి, మున్సిపల్ ఆర్వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



బకాయి ఉన్న కొళాయి కనెక్షన్లు తొలగిస్తున్న మున్సిపల్ డీఈ, ఏఈలు

అసెంబ్లీని ఫ్రీజోన్‌గా ప్రకటించాలి : తులసిరెడ్డి

కడప కలెక్టరేట్‌చ ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సచివాయం, అసెంబ్లీ, ప్రభుత్వ ప్రధానకార్యాలయాలన్నీ 3వజోన్ పరిధిలో ఉండడంతో ఎంతోమంది ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని, వాటిని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలని పీసీసీ అధికార ప్రతి నిధి, మాజీ ఎంపీ తులసిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫ్రీజోన్‌గా ప్రకటించారని, ఇపుడెందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. మోదీ, ట్రంప్, అదానీలది అనైతిక బంధం అన్నారు. మోదీకి భారత మాత, దేశ ప్రజల కంటే అదానీ ముఖ్యమని దుయ్యబట్టారు. అదానీ మోదీ ఆత్మ అనే విషయం తేలిందన్నారు. అమెరికా నుంచి 104 మంది భారతీయులను మన దేశానికి పంపే విషయంలో అమెరికా అధికారులు వ్యవహరించిన తీరు గర్హనీయమన్నారు. చేతులకు, కాళ్లకు సంకెళ్లు వేసి సైనిక రవాణా విమానంలో పశువుల కంటే హీనంగా వదిలి వెళ్లారన్నారు. ఇంతటి దారుణానికి వడిగట్టిన అమెరికా తీరును ప్రధాని మోదీ అడ్డుకోవడంలో కానీ, నిరసన తెలిపే విషయంలో కానీ వెనుకంజ వేయడం దారుణమన్నారు. ట్రంప్ తన స్నేహితుడంటూ గొప్పలు చెప్పే మోదీ తమ దేశ పౌరులను కట్టు బానిసలుగా తీసుకొస్తే పల్లెత్తు మాట అనకపోగా, అదానీ కోసం దేశ పరువు, ప్రతిష్ఠను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు జగన్ అవినీతిని వెలికితీసే పనిలో ఉందని, అదానీ అవినీతిపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ఏ సత్తార్, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, శ్యామలమ్మ, నాగరత్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పైసలిస్తే పనులు.. లేదంటే తిట్లు



- ఆమ్యామ్యాలు దండుకోవడంలో మాటకారి
- ఆయన మాట వినకుంటే.. బండ బూతులు
- తహశీల్దారు కార్యాలయంలో ఓ సారు తీరు ఇది

దువ్వూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దువ్వూరు తహశీల్దారు కార్యాలయంలో ఓ అధికారి తీరు ఆ శాఖకు తలనొప్పిగా మారింది. ఈయన చేసే తప్పుడు పనుల వలన కార్యాలయంలో పనిచేసే అధికారులందరికి చెడ్డపేరు వస్తోంది. విధులకు వచ్చినప్పటి నుంచి ఆయన ధ్యాసంతా అక్రమ సంపాదనపైనే. కార్యాలయంలో ఆయనవి పరిమితమైన విధులు మాత్రమే. కానీ తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు, ఆర్‌ఐ విధుల్లో (ఆ అధికారులకు తెలియకుండా) జోక్యం చేసుకుని నేనున్నానంటూ అవినీతికి పాల్పడే బయటి వ్యక్తులకు పరోక్షంగా సహకరిస్తున్నాడు. ఆమ్యామ్యాలు అందిస్తే సౌమ్యంగా ఉంటాడు.. లేదంటే ఘాటుగా వ్యవహరిస్తున్నారు. మాటలతో బెదిరించడం, బూతులు తిట్టడం, డబ్బుకోసం ఎదుటివారిని భయాందోళనకు గురిచేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.

దువ్వూరు మండల తహశీల్దారు కార్యాలయంలో ఈయన విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయంలో సంబంధిత అధికారులకు తెలియకుండా అక్రమ సంపాదనకు దిగజారుతున్నారు. ఇతర అధికారుల విధుల్లో జోక్యం చేసుకుని అడ్డదారులు వెతికి అందినకాడికి దండుకుంటున్నారు. కొన్ని విషయాల్లో అభాసుపాలు అవుతున్నారు. వీటిని పరిశీలిస్తే...

- దువ్వూరు ప్రాంతంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో జోక్యం చేసుకుని వాహనదారులను బెదిరించి డబ్బులు గుంజే ప్రయత్నాలు చేస్తున్నారు.
- దువ్వూరులోని మెయిన్ రోడ్డులో ఉన్న గృహాల యజమానులు వాటిని విక్రయించే ప్రయత్నం చేస్తుండగా.. అవి వేరేవారివంటూ అక్రమార్కులతో చేయికలిపి అడ్డుకున్నాడు. 90 ఏళ్ల కిందట నుంచి ఉన్న రెవెన్యూ రికార్డులు మార్చేందుకు రూ.5లక్షలు బేరం కుదుర్చుకున్నాడు. విషయం తెలిసి కార్యాలయ అధికారి మందలించడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.
- మండలంలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారానికి పరోక్ష సహకారం అందిస్తూ వ్యాపారుల నుంచి ముడుపులు తీసుకుంటున్నాడు. ఈయనకు ముడుపులు ఇవ్వకుంటే మాత్రం రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాన్ని మాత్రం అడ్డుకుంటున్నాడు.
- ఎవరైనా ఆయన చేసే తప్పులను ఎదిరించి మాట్లాడితే వారిని బండబూతులు తిడుతున్నాడు. ఇటీవల ఓ వ్యక్తిని టార్గెట్ చేసి అతనికి ఫోన్ చేసి రాయడానికి వీలుకాని పదాలతో తిట్టాడు.
- టార్గెట్ చేసిన అక్రమాలు నెరవేరకపోయినా.. అనుకున్నంత ఆమ్యామ్యాలు అందకపోయినా సహనం కోల్పోయి మాట్లాడటం ఈయన నైజం.

తప్పులు జరిగితే ఉపేక్షించం..

కార్యాలయంలో పనిచేసే సిబ్బంది, అధికారులు ఎవరి పని వారు చేసుకుంటున్నారు. తప్పులు జరిగితే ఉపేక్షించేది లేదు. కార్యాలయంలో ఎవరిపైనా రాత పూర్వకంగా ఫిర్యాదులు లేవు. అలా వస్తే విచారణ చేస్తాం.

- అక్బల్ బాషా, తహశీల్దారు, దువ్వూరు

పైస్థాయి అధికారులు దృష్టి సారించి ఈ అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని బాధిత జనాలు కోరుతున్నారు.



సర్వే కష్టాలు

● సర్టిఫికెట్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
● సర్వే సర్టిఫికెట్ లేనిదే రిజిస్ట్రేషన్ చేయనంటున్న సబ్ రిజిస్ట్రార్లు
● మండల సర్వేయర్ పరిధిలో పొందవచ్చని అంటున్న తహశీల్దార్లు

● గగ్గోలు పెడుతున్న ప్రజలు



రైల్వేకోడూరు తహశీల్దార్ కార్యాలయం


పుల్లంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సర్వే సర్టిఫికెట్ల కోసం చాలామంది బాధితులు ఎవరు ఇస్తారో అర్థం కాక అటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఇటు రెవెన్యూ కార్యాలయానికి ప్రదక్షిణలు చేస్తూ అష్టకష్టాలు పడుతున్నారు. ఏం చేయాలో దిక్కుతోచక గగ్గోలు పెడుతున్నారు. సర్వే సర్టిఫికెట్ మండల సర్వేయర్ పరిధిలో పొందవచ్చని తహసీల్దార్లు అంటున్నా... తహశీల్దార్లు సర్టిఫికెట్ ఇస్తేనే రిజిస్టర్ చేస్తామని పుల్లంపేట, చిట్వేల్ సబ్ రిజిస్ట్రార్లు చెబుతున్నారు. ముఖ్యంగా సర్వే సర్టిఫికెట్లు, అనుభవం సర్టిఫికెట్లు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు ఏమాత్రం సుముఖంగా లేరు. గతంలో జరిగిన పొరపాట్లు వలన తహశీల్దార్లు ఇబ్బందులకు గురికావడంతో పై అధికారుల ఆదేశాల మేరకు సర్టిఫికెట్లు జారీ చేయలేమని చెబుతున్నారు.

గతంలో ఇంటి స్థలం డాక్యుమెంట్లు ఉంటే రిజిస్టర్ అవుతుండేవి. కానీ ఇప్పుడు డాక్యుమెంట్‌లో సర్వే నెంబర్ లేదని రెవెన్యూ అధికారుల వద్ద సర్టిఫికెట్ తెచ్చుకోవాలని సబ్ రిజిస్ట్రార్లు చెబుతున్నారు. మండల సర్వేయర్ సర్టిఫికెట్లు మంజూరు చేసినా రిజిస్టర్ ఎందుకు చేయడం లేదని బాధితులు సబ్ రిజిస్ట్రార్లను ప్రశ్నిస్తున్నారు. తహసీల్దార్ సర్టిఫికెట్ ఇస్తేనే రిజిస్టర్ చేస్తామని తెగేసి చెబుతున్నారు. డాక్యుమెంట్లు లేకుండా కేవలం సర్వే సర్టిఫికెట్‌పై రిజిస్టర్ చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేవలం సర్వే సర్టిఫికెట్లు లేకపోవడంతో పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వందల డాక్యుమెంట్లు నిలిచిపోయాయి. దీని వలన ప్రభుత్వానికి వచ్చే ఆదాయం భారీగా తగ్గడంతో పాటు బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. సర్వే సర్టిఫికెట్ల కోసం బాధితులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ సమస్యకు పరిష్కారం ఏంటని బాధితులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. అధికారులు స్పందించకుంటే ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడే అవకాశం ఉంది.

సర్వే సర్టిఫికెట్ ఎందుకు ?

ఇంటి స్థలం డాక్యుమెంట్లు అన్నీ సక్రమంగా ఉన్నా సర్వే సర్టిఫికెట్ ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్లకు సర్వే నెంబర్ లేనందున రెవెన్యూ కార్యాలయంలో సర్టిఫికెట్ తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్లు చెబుతున్నారు. ఇంటి స్థలం డాక్యుమెంట్‌పై సర్వే సర్టిఫికెట్ పొందాలంటే మండల సర్వేయర్‌కు వినతిపత్రం ఇవ్వాలి. గ్రామ సర్వేయర్ సహకారంతో మండల సర్వేయర్ సర్వే నిర్వహించి బాధితులకు సర్టిఫికెట్లు అందజేస్తారు. ఇందులో తహశీల్దార్ ప్రమేయం ఎంతవరకు ఉండదు. మండల సర్వేయర్ మంజూరు చేసిన సర్టిఫికెట్‌పై తహసీల్దార్ సంతకం లేనిదే రిజిస్టర్ చేయలేమని పుల్లంపేట, చిట్వేలి సబ్ రిజిస్ట్రార్లు బాధితులను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారు. డాక్యుమెంట్ సక్రమంగా ఉన్నా కూడా అవి లేవని.. ఇవి లేవని పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ బాధితులను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి.

మా ప్రమేయం ఉండదు

ఇంటి స్థలాల డాక్యుమెంట్ సర్వేపై మా ప్రమేమం ఉండదు. మండల సర్వేయర్ సర్వే నిర్వహించి సర్టిఫికెట్ మంజూరు చేస్తారు. కేవలం ప్రభుత్వ, వ్యవసాయ భూములకు మాత్రమే మేము సర్టిఫికెట్ మంజూరు చేస్తాము. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటి స్థలాల రిజిస్టర్ డాక్యుమెంట్లపై సర్వే సర్టిఫికెట్ ఇవ్వలేము. డాక్యుమెంట్లు పరిశీలించకుండా మేము ఇచ్చే సర్టిఫికెట్లపై ఎలా రిజిస్టర్ చేస్తారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు వారికి కావాల్సిన పత్రాలపై సరైన అవగాహన కల్పించాలి. తహసీల్దార్లపై విమర్శలు చేయడం తగదు.

- షేక్ మహబూబ్ చాంద్,
తహశీల్దార్, రైల్వేకోడూరు

సర్వే నెంబర్ లేనిదే రిజిస్ట్రేషన్ చేయలేము

గతంలో పట్టణంలో డోర్ నెంబర్, హద్దుల వివరాల మేరకు రిజిస్ట్రేషన్ చేసేవారం. కానీ ఇప్పుడు డాక్యుమెంట్లలో సర్వే నెంబర్ లేనిదే రిజిస్ట్రేషన్ చేయలేము. సర్వే నెంబర్ సర్టిఫికెట్‌పై స్థానిక తహశీల్దార్ సంతకం తప్పనిసరిగా ఉండాలి. మాపై జిల్లా అధికారుల ఆదేశాల ఉన్నాయి. అన్ని పత్రాలు సక్రమంగా ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తాము.

- షేక్ మహమ్మద్ రఫీ,
సబ్‌రిజిస్ట్రార్, పుల్లంపేట

నాకు న్యాయం ఎలా జరుగుతుంది ?



నేను సంపాదించిన ఆస్తిని నా కుమారుడి పేరుతో రిజిస్టర్ చేయడానికి పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాను. అక్కడ నా డాక్యుమెంట్లు పరిశీలించి సర్వే నెంబర్ లేదని, తహశీల్దార్ వద్ద తీసుకుని రావాలని సబ్ రిజిస్ట్రార్ తెలిపారు. కానీ తహశీల్దార్ వద్దకు వెళితే మండల సర్వేయర్ వద్ద తీసుకోవాలని తెలిపారు. సర్వేయర్ ఇచ్చిన సర్టిఫికెట్‌పై తహశీల్దార్ సంతకం చేస్తేనే రిజిస్టర్ చేస్తామని సబ్ రిజిస్ట్రార్ తెలిపారు. గతంలోని డాక్యుమెంట్లు పరిశీలించిన తరువాతే రిజిస్ట్రేషన్ చేస్తామని చెబుతున్నారు. ఇప్పుడు నా సమస్యకు పరిష్కారం ఏమిటి.

- సయ్యద్ ఉస్మాన్, రైల్వేకోడూరు

రూ.5.7 కోట్లతో వాటర్‌షెడ్ పనులు

● డ్వామా పీడీ వెంకటరత్నం


వాటర్‌షెడ్ సభ్యులకు మెమెంటో, ప్రశంసాపత్రాలను అందిస్తున్న ఏపీడీ

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బి.ఎర్రగుడి వాటర్ షెడ్ ప్రాజెక్టు కింద ఐదు మైక్రోవాటర్‌షెడ్ గ్రామాల్లో 4911 హెక్టార్లల్లో రూ.5.7 కోట్లతో వాటర్‌షెడ్ పనులు మంజూరయ్యాయని డ్వామా పీడీ వెంకటరత్నం పేర్కొన్నారు. బుధవారం కోనంపేట, జాండ్రపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో వాటర్‌షెడ్ యాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోనంపేట పంచాయతీలోని రూ.3.82 లక్షలతో చెక్ డ్యామ్ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీ మాట్లాడుతూ మండలంలో బి.ఎర్రగుడి వాటర్‌షెడ్ ప్రాజెక్టు దిన్నెపాడు, బి.ఎర్రగుడి, కోనంపేట, దప్పేపల్లె పాళెంగొల్లపల్లె గ్రామాల్లో సుమారు 4911 హెక్టార్లతో ఎన్ఆర్ఎం (సహజవనరుల అభివృద్ధి పథకం) కింద గ్రామాల్లో పనులు చేపడుతామని ఆయన అన్నారు. ఈ ఐదు గ్రామాల్లో నీరు నిల్వ నీటిగుంతలు, పారంపాండు పనులు, డకోట్ పనులు చేపట్టి సహజవనరులను కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ 5 గ్రామాలను ఐదేళ్లలో పనులు పూర్తి చేస్తే రైతులు, గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. టీడీపీ మండల ఇన్‌చార్జ్ యనమల మదన్‌మోహన్ మాట్లాడుతూ వాటర్‌షెడ్ పనులను దుర్వినియోగం చేయకుండా పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి వాటర్‌షెడ్ మెంబర్లకు మెమెంటో, ప్రశంసాపత్రాలను అందజేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధి క్లస్టర్ ఏపీడీ నందకుమార్‌రెడ్డి, వాటర్‌షెడ్ ఏపీడీ లక్ష్మినరసయ్య, పీఓ వెంకటరామిరెడ్డి, కోనంపేట సర్పంచు లక్ష్మీనారాయణ, వాటర్‌షెడ్ రమణ, ఉపాధి ఇన్‌చార్జ్ ఏపీవో వెంకటపతి, సభ్యులు కొనసాని రాజారెడ్డి, దిన్నెపాడు పెద్దచెరువు చైర్మన్ మోహన్‌రెడ్డి, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యకొండ అడవికి నిప్పు


అడవిలో చెలరేగుతున్న మంటలు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండ అటవీ ప్రాంతాలు అగ్నికి ఆహుతవుతున్నాయి. గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు కొండ కింద దక్షిణ అటవీ భాగంలో నిప్పుపెట్టడంతో అవి పెద్ద ఎత్తున చెలరేగి సాయంత్రానికి క్రమంగా మల్లయ్యకొండకు వ్యాపించాయి. దీంతో మల్లయ్యకొండ అటవీ ప్రాంతంలో ఉన్న బద్రోళ్లగుట్ట, చింతలపులకోన, జంగంమూల, మిరపచెట్లదిన్నె తదితర ప్రాంతాలు కలిపి సుమారు 500 హెక్టార్ల వరకూ అగ్నికి ఆహుతి అయినట్లుగా తెలుస్తోంది. వందల ఎకరాల్లో అడవి కాలిపోవడంతో పలు రకాల జాతులకు చెందిన వృక్షసంపద, వన్యప్రాణులు మంటలకు మాడి మసైపోయాయి. మల్లయ్యకొండ, ఇనుముకొండల్లో దొరికే ఉసిరి, బిక్కి, ఈత, నేరేడు, తదితర ఫలాలను పలువురు స్థానికులు, గిరిపుత్రులు విక్రయించుకొని జీవనోపాధి పొందుతున్నారు. అయితే, కొంతమంది ఆకతాయిలు అడవులకు నిప్పుపెట్టడం వలన ఏళ్ల నాటి విలువైన వృక్షసంపద కాలిపోయి జీవనోపాధి కోల్పోతున్నారు. కాగా, మల్లయ్యకొండ అటవీ ప్రాంతంలో చెలరేగిన అగ్ని కీలలు క్రమంగా సమీప పొలాల్లో ఉన్న వేరుశనగ, మామిడి తోటలకు మంటలు వ్యాపించాయి. దీంతో స్థానిక రైతులు తీవ్రంగా కృషిచేసి పొలాల్లోకి వ్యాపించిన మంటలను ఆర్పివేశారు. మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నట్లు ఫారెస్ట్ ఎఫ్‌బీవో రామరాజు తెలిపారు.

కూలీలకు 150 రోజులు పనులు కల్పించాలి

రామాపురం, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించినందున జాతీయ ఉపాధి హామీ పథకంలో 150 రోజులు ఉపాధి పనులు కల్పించాలని జిల్లా ఉపాధి పీడీ వెంకటరత్నం పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు గ్రామంలోని పెద్దచెరువులో ఉపాధి పనులను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్లూరు గ్రామంలో 225 మంది కూలీలు పనిచేస్తున్నారని, మండల వ్యాప్తంగా 2200 పైగా కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారని, ఉపాధి పనులను నాణ్యతగా పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో 58 వేల మంది కూలీలు పనిచేస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా రైతులు 38 వేల ఎకరాల్లో పండ్ల తోటలను 2024-25 సంవత్సరంలో పెంపకం చేపట్టామన్నారు. రైతులు తమ పొలాల్లో పారంపాండు పనులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పెంచలయ్య, ఈసీ శివయ్య, టీఏలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గురు తహశీల్దార్ల బదిలీ

మదనపల్లె, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో డిప్యుటేషన్‌పై ముగ్గురు తహశీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో గతంలో నిమ్మనపల్లె తహశీల్దార్‌గా పనిచేసిన కె.ధనంజయులు మదనపల్లెకు, నందలూరులో పనిచేస్తున్న తహశీల్దార్ కె.అమర్‌నాథ్‌ను నిమ్మనపల్లెకు బదిలీ చేశారు. అలాగే కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగంలో పనిచేస్తున్న పి.నరసింహకుమార్‌ను రాయచోటి ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా నియమించారు. రాయచోటిలో పనిచేస్తున్న పుల్లారెడ్డిని నందలూరుకు బదిలీ చేశారు. అలాగే గతంలో మదనపల్లెలో పనిచేస్తూ ప్రస్తుతం సెలవులో ఉంటున్న ఎస్.ఖాజాబీని సెలవు పూర్తయ్యాక పోస్టింగ్ కోసం కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేసుకోవాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈమెను మదనపల్లె నుంచి పది రోజుల క్రితం కలెక్టర్ నిమ్మనపల్లెకు బదిలీ చేయగా విధుల్లో చేరకుండా సెలవులో వెళ్లారు.

ఎంపీ మిథున్‌రెడ్డి రాజీనామా చేయాలి

● రాజంపేట పార్లమెంటు బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేశ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్

రాజంపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): భూకబ్జాదారులు, అటవీభూముల ఆక్రమణదారులు, అవినీతిపరులైన ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబం వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి రాజకీయాల నుంచి వైదొలగాలని రాజంపేట పార్లమెంటు బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేశ్ డిమాండ్ చేశారు. గురువారం రాజంపేట బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి పదేళ్ల ఎంపీగా, గత జగన్ ప్రభుత్వంలో అధికార పార్టీ నేతగా వారి తండ్రి మంత్రిగా, చిన్నాన్న ఎమ్మెల్యేగా, ముగ్గురుండి ప్రజలకు చేసిన మేలంటూ ఏమీ లేదని, రాష్ట్రం అటుంచి కనీసం రాజంపేట పార్లమెంటును కూడా అభివృద్ధి చేసుకోలేని అభివృద్ధి నిరోధకులు అని ఎద్దేవా చేశారు. వీరు అధికారంలో భూకబ్జాలకు, అటవీ భూముల ఆక్రమణలకు, అనేక స్కాంలకు పాల్పడి వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌పై ఎంపీ మిథున్‌రెడ్డి అనుచిత పదజాలాన్ని ఉపయోగించి పార్లమెంట్‌లో విమర్శించడాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. వెంటనే బీజేపీ నేతలకు ఎంపీ మిథున్‌రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. రాజంపేట ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఆగుతున్న ఎక్స్‌ప్రెస్ రైళ్లు కరోనా నుంచి ఆపకపోతే వాటిని ఆపించుకోలేని మిథున్‌రెడ్డి ఏం అభివృద్ధి చేస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షుడు షబ్బీర్‌అహ్మద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణయాదవ్, తోట రేవంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు
దరఖాస్తుల ఆహ్వానం

కలికిరి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మహాత్మజ్యోతీబా పూలే బీసీ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ అయ్యింది. బీసీ గురుకుల జూనియర్ కళాశాలో ఇంటర్మీడియట్, పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు పంపుకోవాలని కలికిరి బాలికల బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనరు వై.సోమశేఖర్ తెలిపారు. అంతేగాకుండా 6, 7, 8, 9వ తరగతుల్లో అందుబాటులో ఉన్న బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం కూడా దరఖాస్తులు పంపుకోవచ్చని తెలిపారు. చిత్తూరు జిల్లాలోని సదుం బాలుర జూనియర్ కళాశాలతోపాటు సదుం, కుప్పం (బాలురు), పెద్దపంజాణి, పులిచెర్ల (బాలికలు) బీసీ గురుకుల పాఠశాలల్లోనూ, తిరుపతి జిల్లాలోని సత్యవేడు, ఐతేపల్లె (బాలురు) ఉదయమాణిక్యం (బాలికలు) పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు పంపుకోవా లన్నారు. అదే విధంగా అన్నమయ్య జిల్లాకు సంబంధించి తంబళ్లపల్లె (బాలురు), కలికిరి, పీలేరు (బాలికలు) పాఠశాలల్లో కూడా ప్రవేశాలున్నాయని సోమశేఖర్ వివరించారు. వీటన్నిటిలోనూ అందుబాటులో ఉండే బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ నెల 15 నుంచి మార్చి 15వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఆయా పాఠశాలలు, కళాశాలల వారీ అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు కూడా ఆన్‌లైన్ ఉన్నాయని తెలిపారు. జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు ఏప్రిల్ 20న, 5వ తరగతి ప్రవేశాలకు 27న, బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి 28న ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం రూ.లక్షకు మించకూడదన్నారు. సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రైవేటు పాఠశాలల్లో చదవుతూ ఉండాలన్నారు. ఇతర వివరాలు లేదా సందేహాల కోసం 90007 15637. 87900 92069, లేదా 79894 45396 నంబర్లలో సంప్రదించాలని కన్వీనరు సోమశేఖర్ కోరారు.

శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరిస్తాం

● టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు


మినీ గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న జగన్‌మోహన్‌రాజు

రాజంపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఒంటిమిట్ట చెరువుకు నీరందించే శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని రూ.11 కోట్లతో మరమ్మతులు చేయించి శాశ్వతంగా ఇనుప పైపులు వేయించి చెరువుకు శాశ్వతంగా నీరందించేలా చేస్తామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలి పారు. ఒంటిమిట్ట మండలం చిన్నకొత్తపల్లె గ్రామంలో మినీ గోకులాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం అంటే సీఎం చంద్రబాబు నాయుడుకు ఎంతో ఇష్టమని, అందువల్లే గతంలో ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని రాష్ట్ర భద్రాద్రిగా ప్రకటించి రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. త్వరలో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎం చంద్రబాబుతో మాట్లాడి వెంటనే శ్రీరామ ఎత్తిపోతల పథకానికి నిధులు విడుదల చేయిస్తామన్నారు. మండల టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనసరయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిన్నకొత్తపల్లె గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు కట్టా సుబ్బరాయుడు, కట్టా వెంకటరమణ, ఎంపీడీవో ప్రసాద్, ఏపీవో శివశంకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బమ్మ, మహబూబ్‌బాషా, సర్పంచ్ మామిళ్ల శ్రీహరి, ఈశ్వరయ్య, న్యాయవాది రామదాసు తదితరులు పాల్గొన్నారు.

దర్గాను సందర్శించిన సినిమా డైరెక్టర్ కృష్ణవంశీ


కృష్ణవంశీకి పుస్తకాన్ని అందజేస్తున్న సత్యమయ్య స్వామి

రామాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలకంఠ్రావుపేట పంచాయతీ శ్రీసాయినగర్‌లో వెలసిన శ్రీసద్గురు దర్గా మాతాజీలను గురువారం సినిమా డైరెక్టర్ కృష్ణవంశీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన దర్గా స్వామిని, దర్గా మాతాజీని గుర్తు చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిజీ భక్తుడు సత్యమయ్య శ్రీదర్గా స్వామీజీ జీవిత చరిత్రకు సంబంధించిన బుక్స్‌ను వారికి అందజేశారు.

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

● పలు నిర్మాణాల కూల్చివేత
● కూల్చివేతలను స్వయంగా పర్యవేక్షించిన కలెక్టర్
● ప్రభుత్వ భూములను చెరబడితే కఠిన చర్యలు
● కలెక్టర్ చర్యలతో అక్రమార్కుల గుండెల్లో గుబులు


పీలేరు-తిరుపతి రోడ్డులోని హెరిటేజ్ డెయిరీ వద్ద ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది

పీలేరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పీలేరు పట్టణంలో పేట్రేగిపోతున్న అక్రమార్కుల భరతం పట్టాలన్న లక్ష్యంతో గురువారం కలెక్టర్ చామకూరి శ్రీధర్ పీలేరుకు వచ్చారు. పీలేరుకు వచ్చీ రావడంతోనే స్థానిక నాగిరెడ్డి కాలనీలోని సర్వే నెం.72/2లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను పరిశీలించి నిర్మాణదారులను సుతిమెత్తగా హెచ్చరిస్తూనే రెవెన్యూ అధికారులకు సహకరిస్తే భవిష్యత్తులో ఏదైనా సాయం చేస్తానని భరోసా కల్పించారు. దీంతో అప్పటి వరకు అక్కడి నుంచి కదలడానికి ససేమిరా అన్న నిర్మాణదారులు స్వచ్ఛందంగా తప్పుకున్నారు. వారి రికార్డులు పరిశీలించి వివాదాస్పదం కాకుంటే ప్రభుత్వ నిబంధనల మేరకు వారి భూమిని క్రమబద్ధీకరించమని తహసీల్దారు భీమేశ్వర రావును ఆదేశించారు. అక్కడి నుంచి పీలేరు-తిరుపతి మార్గంలోని ఎర్రగుంటపల్లె పంచాయతీ సర్వే నెం.741లో వెలసిన అక్రమ నిర్మాణాల వైపు కదిలారు. తన వెంట ఎక్స్‌కవేటర్ పెట్టుకున్న ఆయన స్థానిక అధికారులను వాటిని కూల్చివేయాలని ఆదేశించారు. ఆ సర్వే నెంబరులో ఉన్న మూడు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఇక అక్కడి నుంచి తలపుల గ్రామం సమీపంలో ఉన్న ఉలవల గంగమ్మ గుట్టలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ, అటవీ, పొరంబోకు భూములను పరిశీలించారు. రెవెన్యూ రికార్డులు పరిశీలించి అవి ఆక్రమణకు గురయ్యాయని నిర్ధారించుకున్న తరువాత వాటిని సైతం కూల్చివేయమన్నారు. కూల్చివేతలను స్వయంగా దాదాపు మూడు గంటలసేపు ఎండలో నిలబడి మరీ పర్యవేక్షించారు. దాదాపు 18 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిపోతున్నా ఇన్నాళ్లూ ఎందుకు పట్టించుకోలేదంటూ స్థానిక సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల్లో వెలసిన ఇళ్లు, చుట్టూ వేసిన కంచె, ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్లు, నీటి బోర్లను సైతం తొలగింపజేశారు. అనంతరం తిరుగుప్రయాణంలో పీలేరు-కోటపల్లె మార్గంలో నిర్మితమవుతున్న ఓ బహుళ అంతస్థుల భవంతిని సైతం కూల్చి వేయించారు. సాధారణంగా అక్రమ నిర్మాణాలను గుర్తించిన అనంతరం చర్యలు తీసుకోవాలని ఆదేశించి ఉన్నతాధికారులు వెళ్లిపోతుంటారు. అందుకు భిన్నంగా కలెక్టర్ వ్యవహరించారు. స్థానిక అధికారులకు ఏవైనా ఒత్తిళ్లు ఎదురవుతాయేమోనని భావించి వాటిని పూర్తిగా తొలగించే వరకు తానే స్వయంగా పర్యవేక్షించారు. ఆక్రమణల తొలగింపులో కేవలం నిబంధనలు పాటించకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించారు. తిరుపతి మార్గంలోని ఓ అక్రమ భవనంలో హోటల్ నడుపుకుంటున్న వారు సామాన్లు చేరవేసుకునేందుకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వ భూమి అని తెలియక ఇతరుల వద్ద కొనుగోలు చేసిన వారికి సాయం చేస్తానని ప్రకటించారు. ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై ఉక్కుపాదం మోపారు.


పీలేరు నాగిరెడ్డి కాలనీలో నిర్మాణదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

మండల సర్వేయర్‌పై ఆగ్రహం

పీలేరు పట్టణం నాగిరెడ్డి కాలనీలోని సర్వే నెం.72/2 వ్యవహారంలో అత్యుత్సాహం ప్రదర్శించారంటూ పీలేరు మండల సర్వేయర్ కిరణ్మయిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దారుకు సమాచారం లేకుండా, ఆయన అనుమతి తీసుకోకుండా అక్కడ నిర్మాణదారుల విజ్ఞప్తి మేరకు భూమిని సర్వే చేయడం, స్కెచ్ అందజేయడం తప్పని మందలించారు. భవిష్యత్తులో అటువంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లోని ఆక్రమణల తొలగింపు పూర్తయిన తరువాత పట్టణంలోని రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని పీలేరు ఈవో గురుమోహన్‌ను ఆదేశించారు. ఆక్రమణల కారణంగా పట్టణంలోని రోడ్లన్నీ ఇరుకుగా మారి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, స్థానికులకు అవగాహన కల్పించి ఆక్రమణలను తొలగించాలన్నారు. దీంతో ఈవో గురువారం సాయంత్రం పట్టణంలోని దుకాణదారులను ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. కొన్ని ఆక్రమణలను అప్పటికప్పుడు తొలగించగా మరికొన్నింటిని రెండు, మూడు రోజుల్లో తొలగించాలని తెలియజేశారు. ఆక్రమణల తొలగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దారు భీమేశ్వరరావు, మండల సర్వేయర్ కిరణ్మయి, ఎస్ఐ లోకేశ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల అభియోగాలపై కలెక్టర్ సీరియస్

కడప కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): భూముల మ్యుటేషన్లు చేస్తామంటూ డబ్బుల వసూళ్లకు దిగిన రెవెన్యూలో 20 మంది ఉద్యోగుల అభియోగాలపై కలెక్టర్ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సీరియస్ అయ్యారు. ఇంట రాక్టీవ్ రెస్పాన్స్ సర్వీసెస్ (ఐవీఆర్ఎస్)ద్వారా భూముల మ్యుటేషన్లకు సిఫారసు చేసే విషయంలో జిల్లాలో పని చేస్తున్న 15మంది వీఆర్వోలు, ఇద్దరు రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, ముగ్గురు సర్వేయర్లు రైతుల నుంచి డబ్బుల వసూళ్లకు దిగారంటూ కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో హెచ్చరిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెవెన్యూలో ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తి ంచాలన్నారు. ఇలాంటి అభియోగాలు మళ్లీ వస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

● డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజు

కడప కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉద్యోగాలిప్పిస్తామంటూ దళారులు చెప్పే మాయ మాటలను నమ్మి మోసపోవద్దని డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

గత ఏడాది వైద్యశాఖలో నోటి ఫికేషన్ నెంబరు 2023/జూన్‌లో ఒప్పందం ప్రకారం స్టాఫ్ నర్సుల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించామన్నారు. మెరిట్ లిస్ట్‌ను కడప.ఏపీ. జీవో వి.ఇన్‌లో అప్లోడ్ చేశామన్నారు. మెరిట్ లిస్టు ఆధారంగా అశోక్‌కుమార్ అనే వ్యక్తి 9038108948, 9951465818 ఫోన్ నెంబర్ల ద్వారా ఉద్యోగాలిప్పిస్తానంటూ ఫోన్ పే ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నట్లు అభ్యర్థులు ఫిర్యా దులు చేశారన్నారు. ఇలా ఉద్యోగలిప్పిస్తామని మోసా లకు పాల్పడే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని, నోటిఫికేషన్ గడువు కూడా ముగిసిందని, ఎవ్వరి మాట లు నమ్మి మోసపోవద్దని డీఎంహెచ్‌ఓ పేర్కొన్నారు.

జొన్న సొప్ప దగ్ధం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

జమ్మలమడుగు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులో గురువారం మధ్యాహ్నం ప్రధాన రోడ్డుపై ట్రాక్టర్‌లో తీసు కెళుతున్న జొన్న సొప్ప దగ్ధమైంది. ముద్దనూరు మండలం గంగాదేవిపల్లెకు చెందిన ఇద్దరు రైతులు జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడు గ్రామ పొలాల్లో జొన్నగడ్డి కొనుగోలు చేసి తరలిస్తున్నారు. ఈ క్రమంలో జమ్మలమడుగు పాత బస్టాండు వద్ద స్థానికులు టపాసులు పేలుస్తుండగా జొన్న సొప్ప ట్రాక్టర్‌పై పడటంతో మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే సొప్ప అంతా కాలిపోయింది. దీంతో బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ... ఇద్దరికి తీవ్ర గాయాలు

నందలూరు, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కడప - చెన్నై జాతీయ రహదారిలో మూసివేసిన ఆల్విన్ కర్మాగారం వద్ద గురువారం తెల్లవారుజామున బైకుపై వెళుతున్న ఇద్దరు యువకులను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. రాజంపట పట్టణంలో వివాహ కార్యక్రమానికి నందిమండలం సునీల్, నంది మండలం రమేష్ హాజరై తిరిగి వెళుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడినవారిని వెంటనే 108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హత్యాయత్నం కేసులో భార్యాభర్తలకు జైలు శిక్ష



శిక్షపడ్డ అయ్యావారయ్య, వీరమ్మ దంపతులు

సిద్దవటం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం పోలీసు స్టేషన్ పరిధిలో 2015లో జరిగిన హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులకు ఐదేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తూ బద్వేల్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి పద్మశ్రీ తీర్పు వెలువరించారు. వివరాలిలా.. వంతాటిపల్లె గ్రామానికి చెందిన అయ్యావారయ్య(40), వీరమ్మ దంపతులు సిద్దవటంలో నివాసం ఉంటున్నారు. వీరు ఇంటి దగ్గర చెత్త, మురికినీరు విషయమై చీదెళ్ల సుజాత అనే మహిళతో గొడవపడి... ఆమెపై కత్తితో దాడిచేసి పొడిచారు. ఈ కేసుకు సంబంధించి గురువారం బద్వేలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్ కోర్టులో విచారణకు రాగా నేరం రుజువు కావడంతో నిందితులకు ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చినట్లు ఇన్‌చార్జి ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు.

స్కూటర్ ఢీ.. ఒకరి మృతి

ఖాజీపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కడప-కర్నూలు జాతీయ రహదారిలోని భూమాయపల్లె వద్ద స్కూటర్ ఢీకొన్న సంఘటనలో గూడతిరెడ్డి అరుణ (51) మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు... మండల పరిధిలోని భూమాయపల్లెలో జరిగే వివాహం కోసం హైదరాబాదు నుంచి వచ్చి భూమాయపల్లె వద్ద దిగి రోడ్డు క్రాస్ అవుతుండగా స్కూటర్ ఢీకొనడంతో తలకు తీవ్రగాయలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

పరిహార పంపిణీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

● కలెక్టరు చెరుకూరి శ్రీధర్



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

బద్వేలు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బద్వేలు డివిజన్ పరిధిలో బెంగళూరు-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయే బాధితులకు త్వరగా పరిహారం పంపిణీ ప్రక్రియ పూర్త య్యేలా చూడాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు. గురువారం ఆర్డీఓ కార్యాలయంలో డివిజనల్ స్థాయిలో మండల తహసీల్దార్లు, నేషనల్ హైవే అధికారులతో సమీక్షించిన ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా వివిధ ప్యాకేజీల్లో ఆయా మండలాల్లో పెండింగులో ఉన్న భూసేకరణ, అవార్డు పంపిణీ, కోర్టు పెండింగు పనులు, భూములు కోల్పోయిన బాధితులకు త్వరగా పరిహార పంపిణీ ప్రక్రియ పూర్తికావాలన్నారు. బద్వేలు రెవెన్యూ డివిజను పరిధిలో ఉన్న 9 మండలాల్లో ఇప్పటి వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 3778 ఫిర్యాదులు అందాయని, 1131 ఫిర్యాదులకు పరిష్కారం చూపామన్నారు. రీసర్వే గ్రామసభల్లో కూడా ఇప్పటికీ చాలా ఫిర్యాదులకు ఎందుకు పరిష్కారాలు చూపలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 8గంటలకు ఫీల్డ్ విజిట్ వెళ్లాలని, సంబంధిత అధికారులు రికార్డులు తమ వెంట తీసుకెళ్లి టార్గెట్ నిర్దేశించుకుని వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సిబ్బంది వివరాలు క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారుల ద్వారా పూర్తిగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, నేషనల్ హైవే అధికారులు రెవెన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాలను పటిష్టంగా నిర్వహించాలి

● డీఆర్‌వో మధుసూదన్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌వో మధుసూదన్‌రావు

రాయచోటి(కలెక్టరేట్), ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తూ జవహర్ నవోదయ విద్యాలయాలను పటిష్టంగా నిర్వహించాలని డీఆర్‌వో మధుసూదన్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లో మినీ వీసీ హాలులో కలెక్టర్ చామకూరి శ్రీధర్, డీఆర్‌వో అధ్యక్షతన జవహర్ నవోదయ విద్యాలయాలకు సంబంధించి మేనేజ్మెంట్, అడ్వైజరీ కమిటీ, జిల్లా స్థాయి ఆహార కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు, పనితీరు, నిర్వహిస్తున్న తరగతులు, ఎంపిక విధానం, విద్యార్థుల సంఖ్య, అకడమిక్ కార్యక్రమాలు, లైబ్రరీ, ల్యాబులు, విజ్ఞాన్ జ్యోతి తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ గీత వివరించారు. అనంతరం డీఆర్‌వో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంపికైన ప్రతిభావంతులైన పిల్లలకు వారి కుటుంబ సామాజిక, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రధానంగా సంస్కృతి, విలువల పెంపుదల, పర్యావరణంపై అవగాహన, సాహస కార్యకలాపాలు, నాణ్యమైన ఆధునిక విద్యను అందించాలని నవోదయ విద్యాలయ ఉపాధ్యాయు లు, టీచర్లకు సూచించారు. సమావేశంలో నారమరాజుపల్లి వైస్ ప్రిన్సిపల్ గంగాధరన్, ఆర్అండ్‌బీ ఈఈ సహదేవరెడ్డి, అడిషనల్ డీయంహెచ్‌వో ప్రశాంతి, డీపీఆర్‌వో పురుషోత్తం, డీఎస్‌వో రఘురాం, డిప్యూటీ డీఈవో శివప్రకాశ్‌రెడ్డి, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లో దొంగతనం

● గుట్టుచప్పుడు కాకుండా రికవరీ ● ఆలస్యంగా వెలుగుచూసిన వైనం

ఖాజీపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఖాజీపేట పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్‌కు దొంగలవద్ద నుంచి రికవరీ చేసిన 14 కేజీల రాగివైరుపై కన్నుపడింది. ఎవరు కనుక్కోలేరని మోసపోయాడు. అయితే స్టేషన్‌లో సీసీ కెమెరాలు పరిశీలించడంతో ఆ కానిస్టేబుల్ బండారం బయటపడింది. పోలీసుస్టేషన్‌లో దొంగతనం జరిగిందంటే ప్రజలకు చెడు సంకేతాలు పోతాయని గుట్టుచప్పుడు కాకుండా రాగివైరును రికవరీ చేసి స్టేషన్‌లో ఉంచారు. ఈ సంఘటన వారం రోజుల తర్వాత వెలుగులోకి రావడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ విషయంపై సీఐని వివరణ కోరగా కానిస్టేబుల్ రాగివైరు చోరీ చేశారని, డీఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు ఇడమడక చెక్‌పోస్టుకు పంపడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీకి నివేదిక ఇచ్చామని, వారి ఆదేశాలమేరకు చర్యలు తీసుకుంటామని సీఐ మోహన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బైక్‌పై వెళుతూ ఎదురుగా సైకిల్ మీద వచ్చే ఇద్దరు బాలురను తప్పించబోయి రోడ్డు మధ్యలో వున్న డివైడర్‌ను ఢీకొనడంతో కింద పడగా మరోబైక్ తొక్కించుకుంటూ పోవడంతో తస్వీర్ (15) అనే బాలుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. అమృతనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఖాదర్‌బాషా కుమారుడు తస్వీర్ చదువు మానేసి ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్‌లోని పండ్ల దుకాణంలో పనిచేసేవాడు. బుధవారం మధ్యాహ్నం యజమాని భగత్ సింగ్‌కాలనీలోని తన ఇంటి వద్ద నుంచి భోజనం తీసుకురమ్మని చెప్పాడు. బైక్‌లో వెళుతుండగా పాలిటెక్నిక్ కాలేజీ దగ్గరకు వచ్చేసరికి ఎదరుగా సైకిల్ మీద వస్తున్న ఇద్దరు బాలురను తప్పించబోయి డివైడర్‌ను ఢీకొనడంతో కింద పడ్డాడు. అదే సమయంలో వేగంగా వస్తున్న మరో బైక్ తస్వీర్‌ను తొక్కించు వెళ్లడంతో తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ట్రాఫిక్ సీఐ దేవకిరణ్ కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. తస్వీర్ మృతదేహాన్ని గురువారం పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు.

లారీ ఢీకొనడంతో వ్యక్తి..



నాగేంద్ర (ఫైల్)

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామానికి చెందిన ఎల్లమ్మగారి నాగేంద్ర (45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలిలా.. పులివెందుల నుంచి బలపనూరు వెళుతున్న నాగేంద్రను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నాగేంద్ర జేసీబీతో పనులు చేయించేవాడు. రోజువారి నిమిత్తం జేసీబీ పనిముట్ల కోసం పులివెందులకు వచ్చి తిరిగి బలపనూరు వెళుతుండగా స్థానిక ఆర్డీవో కార్యాలయం సమీపంలో గురువారం రాత్రి 8గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక ప్రజలు 108కు సమాచారం అందించగా వారు వచ్చినా అంతలోపే నాగేంద్ర మృతి చెందడం జరిగింది. మృతునికి భార్య, కుమార్తె, కొడుకు ఉన్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల ట్రాఫిక్ సీఐ హాజీవల్లి తన సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుని వివరాలు తెలుసుకుని వారి బంధువులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

అబార్షన్‌లు చేస్తే చర్యలు



అబార్షన్‌లపై ఆడిట్ నిర్వహిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శివప్రసాద్

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఆడపిల్ల పుడుతుందని అవసరం లేకున్నా అబార్షన్ చేస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శివప్రసాద్ హెచ్చరించారు. గురువారం స్థానిక పీపీ యూనిట్ జిల్లా ఆస్పత్రిలో జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో జరిగే అబార్షన్‌లపై ఆడిట్ నిర్వహించారు. ఆడపిల్ల పుడుతుందని మొదటి , రెండో కాన్పుల్లో ఆడపిల్లలు పుట్టిన వారు ఈ అబార్షన్‌లు చేయించుకుంటున్నారన్నారు, ఆడిట్ చేసి ఎక్కడ అబార్షన్‌లు చేయించుకుంటున్నారో విచారించి సంబంధింత ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గైనకాలజిస్టు డాక్టర్ కావ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ సీఐ కార్యాలయం తనిఖీ

ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎర్రగుంట్ల ఎక్సైజ్ సీఐ కార్యాలయాన్ని రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారులు గురువారం తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. ఎర్రగుంట్లలో మద్యం అధిక రేట్లు, సమయపాలనపై వారు ఆరా తీశారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించినట్లు సమాచారం. ఎక్సైజ్ ఈఎస్ మధుబాబు, ఇద్దరు సీఐలు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈవిషయంపై స్థానిక ఎక్సైజ్ సీఐ గోపీక్రిష్ణను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

జూదరుల అరెస్టు

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని వెంకటాపురం గ్రామ పొలాల్లో జూద స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం అందిన సమాచారం మేరకు పట్టణ సీఐ నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు అరటి తోటలో జూదమాడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని 9 వాహనాలను, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరసింహులు తెలిపారు. అరెస్టు అయిన వారి నుంచి రూ.35వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని సీఐ వెల్లడించారు. మధ్యాహ్నం సంఘటన జరిగితే సాయంత్రం వరకు అధికార పార్టీ నాయకుల వత్తిడితో మీడియాకు వెల్లడించకుండా దాచడంపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

● రికవరీ రూ.2,75,504... జరిమానా రూ.53,000



సామాజిక తనిఖీ బహిరంగ వేదికపై నివేదికలు పరిశీలిస్తున్న అడిషనల్ పీడీ నాగరత్నమ్మ

కాశినాయన ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డ్వామా అడిషనల్ పీడీ నాగరత్నమ్మ హెచ్చరించారు. గురువారం నర్సాపురం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీఓ మైథిలీరెడ్డి అధ్యక్షతన ఉపాధి పథకంపై 19వ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు. వారం రోజులుగా ఎస్ఆర్‌పీ భాస్కర్ అధ్వర్యంలో గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాలు చేపట్టిన విచారణలో వెలుగు చూసిన పలు అంశాలపై నివేదికలు అధికారుల ముందు సభలో చదివి వినిపించారు. అనంతరం ఎంపీడీఓ మీడియాతో మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1005 పనులకు ఉపాధి పథకంలో రూ.9,96,30,430 ఖర్చు చేశామన్నారు. వీటిపై సామాజిక తనిఖీ బృందం చేపట్టిన విచారణలో తేలిన అంశాలపై అధికారులు పరిశీలించి రూ.2,75,504 రికవరీ చేశారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన ఇటుకులపాడు, వరికుంట్ల, ఆకుల నారాయణపల్లె, నర్సాపురం ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల నుంచి తొలగించారన్నారు. మరి కొంతమంది సిబ్బందిపై రూ.53000 వరకు జరిమానా విధించారని తెలిపారు. గొంటువారిపల్లె, కత్తెరగండ్ల, రెడ్డికొట్టాల ఫీల్డ్‌అసిస్టెంట్‌లు రాజీనామా చేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి రామలింగేశ్వర్‌రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ విజయభాస్కర్, ఏపీడీ ఆనంద్, స్థానిక సర్పంచ్ ఖాజావలి, ఇన్‌చార్జి ఏపీఓ నాగేంద్రప్రతాప్, మండల టీడీపీ నేతలు బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డీటీసీ కె.ప్రసాద్

సికెదిన్నె, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి డీటీసీ కె.ప్రసాద్ తెలిపారు. స్థానిక ఉపరవాణా శాఖ కార్యాలయంలో గురువారం ఆటో డ్రైవర్లకు 36వ జాతీయ రహదారి భద్రత సందర్భంగా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపి ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా చూడాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ కలిగి ఉండాలన్నారు. ప్రయాణికులను సామర్థ్యం మేరకే వాహనంలో ఎక్కించుకోవాలన్నారు. ట్రాఫిక్ సీఐ జావీద్ మాట్లాడుతూ చిన్నపిల్లలు, ఇతరులకు ఆటోలను బాడుగకు ఇచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఆటోలపై భారీ లగేజీలు వేసి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. కార్యక్రమంలో రవాణాశాఖ ఇన్‌స్పెక్టర్ విజయభాస్కర్, ప్రసాద్, శ్వేత, లక్ష్మీప్రసన్న ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ అరుణ్‌రెడ్డి, ఏపీఎస్ఆర్‌టీసీ డీఎం ఢిల్లీరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


బీసీ హాస్టల్‌పై ఆరోపణలు.. పూర్తి స్థాయి విచారణ

● జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి సురేశ్‌కుమార్



పట్టుబడిన రేషన్ బియ్యాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్, జిల్లా బీసీ సాంఘిక సంక్షేమ అధికారి

గాలివీడు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో బియ్యం దారి మళ్లిస్తున్నారంటూ విద్యార్థి సంఘం నాయకులు చేసిన ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదికలు కలెక్టర్‌కు పంపనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి సురేశ్‌కుమార్ తెలిపారు. గురువారం తహసీల్దార్ భాగ్యలతతో కలిసి ఆయన బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ సిబ్బంది రెండు బస్తాల బియ్యం విక్రయిస్తున్నారంటూ ఆరోపిస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి లవకుమార్ తమకు చరవాణిలో ఫిర్యాదు చేశారన్నారు. దీంతో బీసీ హాస్టల్‌ను సందర్శించగా రెండు బస్తాలు రేషన్ బియ్యం అదనంగా ఉండటం గుర్తించామన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపిన అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సతీశ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



పెన్షన్ పేపర్లు పోయినవి

కడపజిల్లా వీరపునాయునిపల్లె గ్రామానికిచెందిన సగిలి చిన్న కేశిరెడ్డి S/o యస్.పెద్దవీరారెడ్డి గారి ఫ్యామిలి పెన్షన్ పేపర్లు పోయినవి. పెన్షన్ I.D. నెంబర్ 8251 PPO-14-SGC-005473 ఎవరికైనా దొరికినచో ఈసెల్‌నెంబర్‌కు ఫోన్ చేయగలరు. సగిలి లక్ష్మిదేవి, సెల్ నెంబర్ : 94416 48375

Ajc-000

పాస్‌పోర్ట్ పోయినది

కడపజిల్లా చక్రాయపేట (మం.) బురుజుపల్లె గ్రామానికి చెందిన పెండమ్ ధనంజనేయ S/o పి. గంగయ్య పాస్‌పోర్ట్ నెంబర్ C0265740, 10-2-2025 వ తేదీన చక్రాయపేట మండలం బురుజుపల్లె మరియు నాగులగుట్టపల్లి మార్గమధ్యలో పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ దొరికినచో ఈ సెల్ నెంబర్‌కు ఫోన్ చేయగలరు. సెల్ నెంబర్ 93471 91830

Ajc-000

PASSPORT LOST

I, Shaik Haseena W/o Shaik Mahammad Shafi, R/o D.No. 6-3-390, Noor Basha Colony, Gopavaram Mandal, Badvel Municipality, YSR Kadapa District, A.P. have lost my Indian Passport (No. L9555249) issued by Hyderabad Passport Authorities on 12/02/2025 at Badvel Bus-Stand while Travelling for Xerox Purposes. if found, please contact at above address orcall M:81848 05827

AJC-230438

10th/INTER (NIOS)

MPC, Bi.P.C., M.Bi.P.C. C.E.C., H.E.C. కేవలం 5పేపర్లు మాత్రమే. Exams: October. SEA ACADEMY, Y-Junction, Kadapa. Cell : 99493 93809, 7674090494

Ajc-230625

CHANGE OF NAME

★ I, THETTU SALMA(old Name), W/o Thettu Kareemulla,53/135, Ravindra Nagar, Kadapa, YSR Dist, A.P, India, Have changed my name to "TETHU SALMA" (New name) AJH-003034

CHANGE OF NAME

★ I, SHEK ZAFARVALLI (OLD NAME) S/O SHEK CHANDBASHA. R/o 16/121, Thirumala Nayuni Peta, Proddatur-516360, YSR Dist, A.P. Now I am Changed my Name to SHAIK ZAFAR VALLI. Hence forth, I will be Known as SHAIK ZAFAR VALLI. AJH-003036

CHANGE OF NAME

★ I, KAPACHA SADHAK ALI (OLD NAME) S/O KAPACHA BABJAAN. R/o 15/827,828, ZINNA ROAD, Proddatur-516360, YSR Dist, A.P. Now I am Changed my Name to KAPACHA SADAK ALI. Hence forth, I will be Known as KAPACHA SADAK ALI. AJH-003035

బంగారం కొనబడును

మీబంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులోవున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రః 7382114647

AJA- 226814

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆప్కాస్ నుంచి తొలగించవద్దు

నిరసన చేపట్టిన ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులు



కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఇంజనీరింగ్ విభాగం కార్మికులను ఆప్కాస్ నుంచి తొలగించవద్దని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు చంటి, కార్యదర్శి సాల్మన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు మూడో రోజు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 36జీఓను అమలు చేయాలని కోరుతూ ఆప్కాస్‌ను కొనసాగిస్తేనే కార్మికుల ఉద్యోగాలకు భద్రత వుంటుందన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు స్కిల్డ్ సెమీ, స్కిల్డ్ వేతనాలు అమలు చేయడం లేదన్నారు. ఆఫీసులో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా రూ.15 వేల జీతం ఇస్తున్నారన్నారు. అందులో 2000 వేలు ఈపీఎఫ్, ఈఎస్ఐకి పోతే రూ.13000వేలతో కుటుంబం నెట్టుకురావడం కష్టంగా వుందన్నారు. ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు వర్క్ ఇన్‌స్పెక్టర్లకు వారి విద్యార్హతను బట్టి స్కిల్డ్ జీతాలు అమలు చేయాలన్నారు. రిటైర్డ్ అయ్యాక ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎలాంటి బెనిఫిట్స్ రావన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ కింద రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. ఆప్కాస్‌ను రద్దుచేస్తే తిరిగి మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగ భద్రత వుండదన్నారు. కాబట్టి ఆప్కాస్‌ను రద్దుచేసేలాగైతే వీరినంతా రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం కమిషనర్ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. సీపీఎం పట్టణ కార్యదర్శి సత్య నారాయణ ఆచారి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి రాఘవేంద్ర, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులు బీటెక్ శివ, ఎం. పద్మ, వెంకటేష్, గుర్రప్ప, గంగాధర్ రెడ్డి, గౌడ్, శివ, మహ్మద్, బాలాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

కమిషనర్‌కు ప్రజల వినతి


కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న స్వప్న సందు ప్రజలు

ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రెవెన్యూపై నగర పంచాయతీ, నగర పంచాయతీపై రెవెన్యూ శాఖలు ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ సమస్య పరిష్కరించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఎర్రగుంట్ల నగర పంచాయతీ స్వప్న సందు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కమిషనర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చిన వారు మాట్లాడుతూ వీధిలోని స్థలాలు, ఇళ్లు రిజిస్ట్రేషన్ కాకుండా నిషేధిత 22ఏ జాబితాలోకి చేర్చి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని వారు కమిషనర్‌కు వివరించారు. సర్వేనెంబర్ 489లోని 2.40 ఎకరాలుందన్నారు. అయితే ఇందులో రెవెన్యూ సర్వేయర్ 30సెంట్లు నగర పంచాయతీకి చెందుతుందని సర్వేచేసి సబ్ డివిజన్ చేశార న్నారు. 2016లో మాత్రమే తమ ఆస్తులు రిజిస్టర్లు అయ్యాయని తరువాత నిషేధిత 22ఏ చట్టంలోకి సర్వేనెంబర్ మొత్తాన్ని చేర్చడంతో తమ స్థలాలు రిజిస్టర్ కావడం లేదని దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు కూడా కమిషనర్‌కు వివరించారు. ఈ విషయంపై కమిషనర్ మాట్లాడుతూ గతంలో సర్వేయర్ 30సెంట్లు నగర పంచాయతీకి చెందుతుందని సర్వేచేసి రిపోర్టు ఇచ్చారన్నారు. ఇటీవల జాయింట్ సర్వేలో 25సెంట్లు మాత్రమే నగర పంచాయతీ కార్యాలయం పరిధిలో ఉందన్నారు. అలాంటప్పుడు తాను ఎన్‌ఓసీ ఎలా ఇవ్వగలనని సమాధానం చెప్పారు. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం చెందారు. రెవెన్యూ వారు మీపై, మీరేమో రెవెన్యూ అధికారులపై నెట్టుకుంటూ చివరకు ఇద్దరూ కూడా న్యాయం చేయకుండా ఏడేళ్లగా మీ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈవిషయాన్ని బాధితులు డీటీ దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు డీటీ తెలిపారు. ఇద్దరు సర్వేయర్లు సంతకాలు చేసిన కలెక్టర్ కార్యాలయానికి పంపి పరిష్కరిస్తామన్నారు.

ప్రతిభావంతుడు మహ్మద్ ఇస్తియాక్ అహ్మద్

సన్మానించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున


అంధ విద్యార్థిని సన్మానిస్తున్న కమిషనర్ మల్లికార్జున

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) పుట్టుకతోనే అంధుడైనా కేవలం గ్రహణ శక్తితో విద్యలో రాణిస్తున్న అసామాన్య ప్రతిభావంతుడని మహ్మద్ ఇస్తియాక్ అహ్మద్‌ను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కొనియాడారు. 9 వతరగతి చదువుతున్న అహ్మద్‌ను మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఉద్యోగులందరి సమక్షంలో శాలువా కప్పి సన్మానించారు. కమిషనర్ మాట్లాడుతూ మహ్మద్ ఇస్తియాక్ అహ్మద్ చిన్నతనం నుంచే గ్రహణ శక్తితో పాఠాలను నేర్చుకోవడం అవి మళ్ళీ ఇంటివద్ద తల్లి గౌసియాతో చర్చిస్తూ తాను వాటన్నింటినీ జ్ఞాపకం వుంచుకుని పరీక్షల్లో సైతం పాల్గొనడం హర్షణీయమన్నారు. మహ్మద్ ఇస్తియాక్ అహ్మద్ తల్లి గౌసియా చిన్నమ్మ తాతా, తదితరులు పాల్గొన్నారు

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram finance ltd Mydukur branch issues the following notice to the general public. My client intend to grant loan to **Sri Shaik Mahaboob Basha s/o Sri Dastagiri** residing at Dno:-2/18,Lekkalavari Palle,Ganjikunta,Mydukur YSR dist by mortgage. As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice, otherwise matter objections will not bind on my client not bind on my client in the regard. **SCHEDULE OF THE PROPERTIES :** YSR Dt, Mydukur Registration Sub district, Mydukur Mandal Vanipenta Grama Pancha-yath and Village Field Residential & Commercial Property Situated At Sy No : 1345, Plot-NO-16&17(Parts) An Extent of 6.0 Cents or 290.4 Sq Yards with in the following **Boundaries :** EAST : PLOT NO-16(PART)OF ANKIREDDY PALLI BALARAMI REDDY, WEST : PLOT NO-18, NORTH :LAND OF GANDIKOTA GURRAPPA, SOUTH : 16'0" WIDE JOINT RASTHA.

G. PARAMESWARA KUMAR
ADVOCATE, PRODDATUR

అనుమతులను రద్దు చేయాలి

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అలిపిరి సమీపంలో నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతులను రద్దు చేయాలని వీహెచ్‌పీ నేతలు డిమాండ్ చేశారు. వీహెచ్‌పీ, బీజేపీ, శివభక్తి, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శివాలయం సెంటర్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దారు గంగయ్యకు వినతి పత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు సి.నాగార్జున, బీజేపీ పట్టణాధ్యక్షుడు నరేంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండు పూరిగుడిసెలు దగ్ధం

ప్రొద్దుటూరు రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): శంకరాపురంలో రెండు పూరిగుడిసెలు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు పడేసిన నిర్లక్ష్యపు నిప్పుకారణంగా ప్రమాదం చోటు చేసుకుంది. శంకరాపురం వాసులు జి.పుల్లయ్య, సింగినాధం శ్రీనివాసులు తమ ఇండ్లకు తాళాలు వేసి కూలి పనులకోసం పొలాలకు వెళ్లారు. మధ్యాహ్న సమయాల్లో బోదకొట్టాలకు నిప్పు అంటుకోవడంతో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రెండు పూరిగుడిసెలు పూర్తిగా దగ్ధం కాగా వాటిలోని ఇంటి సామాన్లు, బీరువా, 8 బియ్యం బస్తాలు, నగదు తదితరవి మంటల్లో కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.4 లక్షలమేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఫైర్‌సిబ్బంది పేర్కొన్నారు.

ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయాలి

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): తాగు, సాగునీటి సాధన కోసం ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో నిర్వహించే ప్రాంతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. కార్యాలయంలో ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య మాట్లాడుతూ సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాంతీయ ప్రాజెక్టుల మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాయలసీమలోని తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, ఎస్ఆర్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమకు కృష్ణాజలాల మళ్లింపే ఏకైక మార్గమని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభల్లో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు, జిల్లా సభ్యులు రామకృష్ణ, శివారెడ్డి, హరి, మద్దిలేటి, సుబ్బమ్మ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుల్తాన్‌బాబా గంధోత్సవం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కన్నెలూరులో గురువారం హజరత్ సుల్తాన్‌బాబా ఉరుసు మహోత్సవాల్లో భాగంగా గంధోత్సవం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పాతెహా చేసి మొక్కుకున్నారు. కన్నెలూరులో సుల్తాన్ బాబావారి ఉరుసు మహోత్సవాల్లో భాగంగా రాత్రి అచ్చుకట్ల దస్తగిరిసాహెబ్ ఇంటి నుంచి పక్కీర్ల మేళతాళాలతో గంధం బయల్దేరింది. గ్రామంలో మెరవణిగా తీసుకెళ్లి స్వామి దర్గాలో సమర్పించారు. 14వ తేదీ శుక్రవారం ఉరుసు మహోత్సవం జరుగనుంది.

చెరువు మట్టి రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు


మట్టి తోలేందుకు వచ్చిన వారితో మాట్లాడుతున్న గ్రామస్తులు

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి నిర్మాణం కోసం అనుమతులు లేకుండా చెరువులో మట్టిని తరలిస్తుండగా గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మట్టి తోలేందుకు వచ్చిన వాహనదారులు వెనుదిరిగారు. సింగరాయకొండ - మైదుకూరు నాలుగు లేన్ల జాతీయ రహదారి నిర్మాణానికి మట్టి కోసం గురువారం టిప్పర్లు, ఎక్స్‌కవేటర్లతో కొందరు రజాసాహెబ్‌పేట చెరువులోకి వచ్చి మట్టిని తరలించే ప్రయత్నాలు చేశారు. గ్రామస్తులు అడ్డుకోవడంతో తమకు రెవెన్యూ అనుమతి ఉందనడంతో మీ సమక్షంలోనే వారితో మాట్లాడతామని గ్రామస్తులనగా అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ విషయంపై ఆర్ఐ సుధాకర్ రెడ్డిని వివరణ కోరగా మట్టి తోలేందుకు ఎవరికీ అనుమతులు ఇవ్వలేదన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

భావితరాలకు ఆదర్శంగా ఉండాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ట్రైనీ డీఎస్పీ భవాని

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రజలు నీతి నిజాయితీగా ఉండాలని, భావితరాలకు ఆదర్శంగా ఉండాలని బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి పద్మశ్రీ అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పుల్లీడు గ్రామాన్ని ఆదర్శ గామంగా నిర్ణయించిన సందర్భంగా బద్వేలు మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలుంటే కోర్టు, స్టేషన్లకు తిరగకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. న్యాయవాదులు, ఎస్ఐ కొండారెడ్డి పాల్గొన్నారు.

ఐక్యతతో క్రీస్తు బాటలో నడవాలి

● బిషప్ వరప్రసాద్


చర్చి వార్షికోత్సవ ప్రార్థనల్లో బిషప్

జమ్మలమడుగు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవ సోదరులు ఐక్యతగా ఉంటూ క్రీస్తు అడుగుజాడల్లో నడవాలని రాయలసీమ డయాసిస్ అధ్యక్ష మండలి పీఠాధిపతి వరప్రసాద్ సూచించారు. గురువారం పట్టణంలో సీఎస్ఐ క్రైస్ట్ చర్చి 17వ వార్షికోత్సవం పురస్కరించుకుని స్థానిక పెద్దలు, భక్తులు పిలుపుమేరకు ఆయన సందర్శించారు. పాత బ స్టాండు నుంచి మెరవణిగా చర్చి వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ గురువులు జనార్థన్, సీఎస్ఐ డయాసిస్ సెక్రటరీ సాల్మన్, రెవరెండ్ వినయ్, డానియేల్ సంఘ కమిటీ వారు పాల్గొన్నారు.

డయాసిస్ అభివృద్ధికి యత్నాలు

రాయలసీమ డయాసిస్ సీఎస్ఐ ఆస్తులను సంరక్షించుకు ని వాటిని పరిరక్షించుకుంటూ అభివృద్ధి దిశగా తాను ముం దుకెళుతున్నానని రాయలసీమ డయాసిస్ బిషప్ వరప్రసా ద్ అన్నారు. గురువారం సాయంత్రం డయాసిస్ ప్రాపర్టీస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జమ్మలమడుగులో డయాసిస్‌కు సంబంధించిన సీఎస్ఐ ఆస్తులు ఉన్నాయన్నారు. వాటిని అభివృద్ధిపథంలో నడిపిస్తూ బాధ్యతగా ముందుకు పోతున్నామన్నారు. క్యాంబెల్ వైద్యశాల, విద్యాసంస్థలు, వైద్య సంస్థలు, ధార్మిక సంస్థలు తదితర ఆస్తులు ఉన్నాయన్నారు. ప్రధాన రోడ్లకు ఇరువైపులా స్థలాలు కబ్జాకు గురికాకుండా రక్షించుకుంటున్నామన్నారు. ఆస్తుల పరిరక్షణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలో జమ్మలమడుగు ప్రాంతీయులు వై.కె.కిరణ్, డాక్టర్ కె.పి.రవీంద్ర, ట్రెజరర్‌లు విజయకుమార్ తదితరులను నియమించినట్లు ఆయన తెలిపారు.

రేషన్‌షాపుపై కేసు నమోదు

కాశినాయన ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మిద్దెల రేషన్‌షాపుపై గురువారం 6ఏ కేసు నమోదు చేసినట్లు డిప్యూటీ తహసీల్దారు రవిశంకర్ తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు బద్వేల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శివశంకర్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గీతాప్రసాద్‌రెడ్డి షాపులో తనిఖీ చేపట్టారు. 2345 కిలోల బియ్యం తక్కువగా ఉండడంతో కేసు నమోదు చేసి షాపును సీజ్ చేసి వీఆర్వో బాషాకు అప్పగించారు.

గ్యాస్ బాధితులకు పరిహారం

బి.కోడూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ లీకై ఇల్లు కాలిపోయిన ఘటనలో టీడీపీ నేత రితీష్‌కుమార్‌రెడ్డి బాధితులకు పరిహారం ఇప్పించారు. రాజుపాలెం వాసి బోడుగుండు తిరుపాల్‌రెడ్డి ఇంట్లో గ్యాస్ లీక్ అయి దాదాపు రూ.2లక్షలు విలువైన ఆస్తినష్టం జరిగింది. దీంతో ఆయన గ్యాస్ ఏజన్సీ టోల్‌ఫ్రీ నెంబరుకు మాట్లాడి బాధితులకు రూ.1.50లక్షల డబ్బు, గ్యాస్‌స్టవ్, రెగ్యులేటరు ఇప్పించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి. ఓ.రమణారెడ్డి, గోడి రమణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

నాభూమిని చూపండి ప్రభో

ఖాజీపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బుధవారం రాత్రి చెప్పిన విధంగా అధికారులు నా భూమిని చూపించడం లేదని నా భూమిని చూపించండి మహాప్రభో అంటూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి అడుగుతున్నారు. నా భూమిని చూపిస్తే నేను హద్దులు ఏర్పాటు చేసుకుంటానని అధికారులు వచ్చి తిరిగి మధ్యాహ్నం వెళ్లిపోయారని నాకు న్యాయం చేయలేదన్నారు. తహసీల్దారు మహబూబ్‌బాషను వివరణ కోరగా లక్ష్మీదేవి భూమి సర్వేయర్ కొలతలు వేసి చూపించారని, ఆమె మాత్రం పక్కవారి భూములు కూడా కొలతలు వేయాలంటూ వాదిస్తోందని, భూమికి హద్దులు ఏర్పాటు చేశామన్నారు.

బాలిక అదృశ్యం



ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్యజ్యోతి): ఎర్రగుంట్ల శ్రీరాములపేటకు చెందిన బాలిక తుమ్మలూరు అక్షయ అదృశ్యమైనట్లు ఎర్రగుంట్ల అర్బన్ సీఐ శోభన్‌బాబు తెలిపారు. ఫిబ్రవరి 11న తెల్లవారు జామున ఇంటినుంచి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. 5.3అడుగుల ఎత్తున్న అక్షయ గ్రీన్‌కలర్‌టాప్, బ్లాక్ లెగ్గిన్ ధరించినట్లు తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. బాలిక ఆచూకీ తెలిస్తే 91211530కు సమాచారం ఇవ్వాలన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ మల్లేశ్ తనిఖీ చేశారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో పీహెచ్‌సీ కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. వైద్యాధికారి సంపత్ కుమార్, సూపర్ వైజరు పుష్పరాజ్, వైద్యసిబ్బంది ఉన్నారు.

రూ.2.90 కోట్లతో ప్రతిపాదన

దువ్వూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ పనులు చేపట్టేందుకు అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు మండల ఇంజనీరింగ్ అధికారి సుబ్రమణ్యం తెలిపారు. ఉపాధి కింద శ్మశాన వాటికల్లో కాంపౌండ్‌వాల్స్ నిర్మాణం కోసం 12 పనుల నిమిత్తం రూ.2.40 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఇవే నిధులతో 8 పనుల నిమిత్తం వివిధ చోట్ల చేపట్టేందుకు రూ.86 లక్షలతో ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కొత్త సినిమాల టికెట్లు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు గంగయ్య హెచ్చరించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో థియేటర్ యజమానులతో తహసీల్దారు మాట్లాడుతూ క్యాంటీన్‌లో విక్రయించే వస్తువులు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే విక్రయించాలన్నారు. హాల్లు శుభ్రంగా వుంచుతూ మరుగుదొడ్లు శుభ్రపరచాలన్నారు. సైకిల్ స్టాండ్ పేర వసూళ్లు తగవన్నారు.



జేఈఈ మెయిన్స్‌లో గౌతమ్ విద్యార్థుల ప్రభంజనం


కిరణ్‌సాయితేజ్ | మంజునాథరెడ్డి | కీర్తన | మునిహాసిని

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో గౌతమ్ హైస్కూలు 2022-23 బ్యాచ్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారని పాఠశాల కరస్పాండెంట్ టి.సుధీర్ తెలిపారు. కె.కిరణ్‌సాయితేజ్ 99.64, జి.మంజునాథరెడ్డి 99.56, కె.కీర్తన 98.35, పి.మునిహాసిని 98.33, ఎ.శ్రీరామచంద్రారెడ్డి 97.13, పి.సాయిహర్ష 95.70 పర్సంటేజీ సాధించారని తెలిపారు. త్వరలో జరిగే జేఈఈ అడ్వాన్స్‌లోనూ మంచి ర్యాంకులు సాధించి ఐఐటీలో సీట్లు సాధించాలని కరస్పాండెంట్, డైరెక్టర్ టీసీఎం.నాయుడు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ట్రైనీ డీఎస్పీ


విద్యార్థులతో మాట్లాడుతున్న ట్రైనీ డీఎస్పీ భవాని

ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని విద్యార్థులకు ట్రైనీ డీఎస్పీ భవాని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం డిగ్రీ విద్యార్థులతో సమావేశమైన ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించా లని సూచించారు. అర్బన్ సీఐ శోభన్‌బాబు, కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.



నష్టపరిహారం అందించండి

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి నిర్మాణానికి పొలాన్ని కోల్పోతే పరిహారం చెల్లించకుండా రోడ్డు వేస్తున్నారు. ఇదేమని అడిగితే ఇస్తామంటూ కాలయాపన చేస్తున్నారని రజాసాహెబ్‌పేట రైతు బెల్లం పట్టాభి రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో రజాసాహెబ్‌పేట సమీప పొలంలో ఒక భాగంలో 25 సెంట్లు, మరో భాగంలో 25 సెంట్లు జాతీయ రహదారి నిర్మాణంలో పోయిందన్నారు. కొంత పరిహారం ఇచ్చినా ఇంకా ఆరులక్షలు అందాలన్నారు.

లబ్ధిదారులను మార్చాలి

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రంగసముద్రం సచివాలయం-2లో ఉన్న 2500 మంది లబ్ధిదారులను సచివాలయం-1లోకి మార్చాలని అంబేద్కర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ముత్యాల ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు బండి ఓబులేసు కోరారు. ఎంపీడీఓ రమణారెడ్డికి వినతి పత్రం అందించిన వారు మాట్లాడుతూ రంగసముద్రం పంచాయతీ గిరినగర్‌కాలనీ, సుందరయ్యకాలనీ, చెంచుకాలనీ వాసులు దాదాపు 2500 మంది లబ్ధిదారులను సచివాలయం-1 ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రస్తుతం వారున్న సచివాలయం మూడు కిలోమీటర్లు దూరంలో ఉందని, ప్రజలు వెళ్లాలన్నా సమయం చాలదన్నారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

కొండాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): చౌటిపల్లె వద్ద నున్న బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్స్ జరగనున్నట్లు ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి తెలిపారు. కొండాపురం, తాళ్ల ప్రొద్దుటూరు, గురుకుల పాఠశాల, ముద్దనూరు కళశాలలకు చెందిన సుమారు 85 మంది విద్యార్థులకు ఇక్కడ ప్రాక్టికల్స్ జరుగుతాయన్నారు. ఈ ఏడాది మొదటిసారి ప్రభుత్వం తమ పాఠశాలకు ప్రాక్టికల్స్‌కు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. గతంలో కొండాపురం మండల విద్యార్థులకు ముద్దనూరులో ప్రాక్టికల్స్‌కు పరీక్షా కేంద్రం ఉండేది.

డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్లు వాడరాదు

చాపాడు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సెల్‌ఫోన్లు వాడరాదని ఆర్టీఓ మురళీధర్ అన్నారు. సీబీఐటీ కాలేజీలో గురువారం 36వ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు, ప్రమాదాలు వాటి నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు సిగ్నల్స్ గమనించి డ్రైవింగ్ చేయాలన్నారు. జీబ్రా క్రాసింగ్ వద్ద వాహనాలు నిదానంగా నడపాలన్నారు. కారు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పకుండా సీటుబెల్టు ధరించాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ డ్రైవింగ్ ప్రమాదాలకు కారణమన్నారు.